REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



మేల్కొండి.. చదువుకోండి.. సమాజం

కట్టుబాట్లను దాటి స్వేచ్ఛను సాధించండి

- సావిత్రిబాయి పూలే

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 111 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (11-09-2022) | పేజీలు : 10

# కాళ్లను తాకుతున్న కన్నీటి వరద!


- కౌలు రైతు కుటుంబాల యాతన అనంతం
- ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు భరోసా ఇవ్వని ప్రభుత్వం
- తెనాలి నియోజకవర్గ పర్యటనలో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఎదుట బాధిత మహిళ ఆక్రందన






**తెనాలి, (జనస్వరం) :** రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా... కౌలు రైతుల బలవన్మరణాల వ్యథలు ఎదురవుతూనే ఉన్నాయి. కౌలు రైతుల కుటుంబాలు పడుతున్న యాతన గుండెను పిండేస్తూనే ఉంది. జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాలు కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ శుక్రవారం సాయంత్రం తెనాలి నియోజకవర్గం, అత్తోట గ్రామంలో పర్యటించి జనసేన నాయకులను, పార్టీ శ్రేణులను, రైతులను పలకరించారు. అత్తోట గ్రామంలో నారాయణో రాజగోపాలచార్యులు ఇంటికి వెళ్లి వారితో మాట్లాడుతున్న సమయంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న కుంచవరం గ్రామానికి చెందిన కౌలు రైతు తోట శ్రీనివాసరావు భార్య శ్రీమతి అంజలీదేవి తన బిడ్డలతో కలిసి నాదెండ్ల మనోహర్‌ని కలిశారు. ఏడు ఎకరాలు కౌలు తీసుకుని వరి, జొన్న పంటలు వేసిన తన భర్తకు వరుసగా మూడు సంవత్సరాలు దిగుబడులు రాక నష్టాలు వచ్చాయని చెప్పారు. కౌలు డబ్బులు కట్టేందుకు, సాగు పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు రూ. ఏడు లక్షలు కావడంతో ఏం చేయాలో తెలియని వేదనతో 2021 మార్చిలో గడ్డి మందు తాగి తన భర్త పొలంలోనే ఆత్మహత్య చేసుకున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. పంట కోసం చేసిన అప్పులు తన భర్తను బలి తీసుకున్నాయని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. తనను తన ఇద్దరు పిల్లలను

వివరాలు 4 లో ...






రైతుల పట్ల ప్రభుత్వ పక్షపాతం తగదని, అమరావతి రైతుల పాదయాత్రకు గ్రీన్ సిగ్నలిచ్చిన హైకోర్టు.

## సమకాలీన రాజకీయాలపై గేయ కవిత్వం 'శాస్త్రాలు' పుస్తకావిష్కరణ

### తెనాలిలో పుస్తకాన్ని ఆవిష్కరించిన జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



**తెనాలి, (జనస్వరం) :** నేటి సమకాలీన రాజకీయాలపై, సమాజంలో జరుగుతున్న ఆకృత్యాలపై తెనాలికి చెందిన కవి డాక్టర్ రంగిశెట్టి రమేష్ రచించిన శత గీతావళి 'శాస్త్రాలు' గేయ కవిత్వ రచనల పుస్తకాన్ని శుక్రవారం జనసేన పార్టీ నాదెండ్ల మనోహర్ తెనాలిలో ఆవిష్కరించారు. ఏడాది పాటు ఈ గేయ కవిత్వంపై దృష్టి నిలిపి పూర్తి చేసినట్లు రచయిత తెలిపారు. సమాజంలోని వివిధ వర్గాలు పడుతున్న వేదనలను, రాజకీయ కుతంత్రాలు, వివిధ వ్యక్తుల వ్యవ హార శైలిపైన ఈ రచన సాగిందన్నారు. ఈ రచనను మాజీ ఉపరాష్ట్రపతి ఎమ్.వెంకయ్య నాయుడుకి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి అంకితం ఇచ్చారు. ఈ సందర్భంగా శాస్త్రాలు కవిత్వంలోని కొన్ని పంక్తులను మనోహర్ సమక్షంలో చదివి వినిపించారు. త్వరలోనే జనసేన పార్టీ సిద్ధాంతా లు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యక్తిత రచన చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కు మనోహర్ అభినందనలు తెలియజేశారు.

**వెయిట్ లిఫ్టర్ జ్ఞాన దివ్యకు అభినందనలు**

ఇటీవల టర్కీ రాజధాని ఇస్తాంబుల్ లో జరిగిన అంతర్జాతీయ సబ్ జూనియర్ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో అద్భుతమైన ప్రతిభ చూపిన తెనాలి మండలం, కట్టెవరం గ్రామానికి చెందిన నాగం జ్ఞానదివ్యను నాదెండ్ల మనోహర్ అభినందించారు. ఇటీవల జరిగిన పోటీల్లో నాగదివ్య మంచి ప్రదర్శన చేసి 84 కేజీల కేటగిరిలో రెండు కాంస్య పతకాలను కైవశం చేసుకున్నారు. నాగదివ్యతోపాటు ఆమె తండ్రి వెంకటేశ్వరరావు శుక్రవారం నాదెండ్ల మనోహర్‌ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మనోహర్ ఆమె ఆట తీరును అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కేరళలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జాతీయస్థాయిలో మూడు బంగారు పతకాలను సాధించడంతోపాటు జాతీయ స్థాయి రికార్డులను జ్ఞాన దివ్య అధిగమించడం, ఇస్తాంబుల్‌లో పతకాలు దక్కించుకున్నందుకు ఆమెకు శుభాభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ భారతదేశంలో పేరును నిలబెట్టేలా ప్రదర్శన చేయాలని ఆకాంక్షించారు.

# వార్తలు - విలువలు

‘జనం కోసం నిజం చెప్పడమే జర్నలిజం’ ప్రపంచమంతా వార్తా రూపంలో కళ్లకు కట్టినట్టు కనబరిచే అత్యంత బలమైన మాధ్యమం. మనిషిని సంఘంతో ముడిపెట్టి ఒక బలమైన సామాజిక అంశానికి పూనుకున్న ఉద్యమం జర్నలిజం. మన దేశం యొక్క ధర్మసూత్రం “సత్యమేవ జయతే”. అంతటి మహెూన్నత ధర్మసూత్రాన్ని భుజస్కంధాలపై మోస్తున్న ప్రథమవర్గం జర్నలిజం. జనం బాగు కోసం వారిని చైతన్యపరచి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందుకునేందుకు, కష్టనష్టాలను విశదపరచి ముందస్తు హెచ్చరికలు చేసేందుకు, మనిషికి మూడవ నేత్రంగా ప్రపంచాన్ని చూపించేందుకు, తప్పుదోవ పడుతున్న వ్యవస్థల అసలురంగును బయటపెట్టేందుకు సిద్ధమయ్యిందే జర్నలిజం.

ఇంతటి ఉన్నతమైన స్థానం కలిగిన ఈ వ్యవస్థలు ప్రజలకిగాని, దేశానికిగాని ఏ రకంగా ఉపయోగ పడుతున్నాయనేది పరికించి చూస్తే కనబడేవి గతం చేసిన త్యాగాలు, అమ్ముడుపోతున్న వర్తమానాలు, భవిష్యత్తును బలిపెడుతున్న రాజకీయ చదరంగాలు. ఆ చదరంగాన్ని దగ్గరుండి మరీ నడిపిస్తున్న వింతలు, విలువలకు పాతరేసిన విపరీతాలు. సామాజికకోణంలో ఆలోచిస్తే ఒక నిజాన్ని కప్పిపుచ్చి జరుగుతున్న అక్రమాన్ని గ్రహించిన ఒక వ్యక్తి జనబాహుళ్యంలో ఆ అక్రమ సంఘటనపై ప్రతిఘటనకు ప్రేరణయ్యేందుకో లేక మరోసారి అటువంటి పరిస్థితి రాకుండా జాగ్రత్త పడేందుకో బాధ్యత తీసుకుని ముందస్తు హెచ్చరికని జారీ చేస్తున్న భాగమే జర్నలిజం, అదే వారి మొదటి సిద్ధాంతం. కేవలం జరిగిన అంశాలను ప్రచురించడానికో, లోకం తీరును చూపించడానికై ఉపయోగించే అతి స్వల్ప మాధ్యమంగా దీనిని భావిస్తే విలువలకు తిలోదకాలివ్వడమే కాకుండా అసలు ఉద్దేశ్యానికే సరితూగని విషయంగా పరిగణించాల్సి వస్తుందిజ శతాబ్దాల కాలంగా సాగుతున్న ఈ వార్తావిశేషాల సేకరణ, వాటిని ఒకచోట నుండి మరొక చోటుకు చేరవేసే విధానం, అతివేగంగా మారుతున్న కాలమాన పరిస్థితులు, సామాజిక, రాజకీయ, సాంప్రదాయ అంశాలు వాటి ఉనికిపై జరుగుతున్న వింతలూ, ఆయా దేశ వ్యవస్థల పనితీరు, ప్రపంచ, దేశ ఆర్థిక విధానాల వల్ల మనిషి మనుగడకు ఎదురయ్యే అంశాలు. అన్నీ తన వ్రాతలతో, మాటలతో తెలియపరిచే ఉన్నత సాధనం నేడు ఏమి చేస్తుందో చూస్తే ఆశ్చర్యం కలగకమానదు. ఏ వ్యవస్థైనా మనుగడ సాగించాలంటే నమ్మకాన్ని కోల్పోకూడదు, అయితే ఇప్పటి పాత్రికేయత సత్యాన్ని అందించే విధంగా అడుగులు వేస్తోందా.. లేక సత్యాన్ని విస్మరించి మనుగడకు కొత్త దారులు వెతుకుతుందా..! ? ఈ పాత్రికేయత, వార్తామాధ్యమాల నిజాన్ని ఎలా సమాజానికి వడ్డిస్తుంది.. !? లోతుగా చూస్తే వారు చేసే సామాజిక విధ్వంసం ఏమిటి..!? ప్రజలు ఏమి ఆశిస్తున్నారు..!? ప్రజాచైతన్యం విస్మరించి నేటి జర్నలిజం ప్రభుత్వాల, రాజకీయ పక్షాల ఉనికి పోరును తనపైన వేసుకుని వాటికి రంగులద్దుతూ సామాజిక సంక్షేమాన్ని విస్మరించి నడిపిస్తున్నాయనడంలో సందేహం లేదు. కొన్ని మాధ్యమాలు నిజాయితీగా వ్యవహరిస్తున్నా ఆ శాతం చాలా తక్కువని చెప్పవచ్చు. ఊహలను నిజాలుగా, జరుగుతున్న విషయాలు వారికి లాభదాయకమైతే.. పక్షపాత ధోరణితో మంచిపనిగా చిత్రీకరిస్తూ చేసే చర్యలతో నేటి జర్నలిజం అక్రమాలకు, కుట్రదారులకు వెన్నుదన్నుగానూ నిలుస్తూ కొందరి పక్షాన నిలబడి జరుగుతున్న అన్యాయాన్ని కాక ఏ మోసంతో వారు పబ్బం గడుపుకోవాలనుకుంటున్నారో ఆ మోసాన్ని గొప్పగా, మంచికి జరిగే అంశంగా చూపిస్తూ సామాజిక బాధ్యతను పూర్తిగా విస్మరిస్తుంది. ఈ చర్యలే వ్యవస్థలను నడిపించే వారి మీద ఒక అంచనాకు రాలేని పరిస్థితిని తీసుకువస్తున్నాయి. పూర్తిగా ప్రజల ఆలోచనను చంపేస్తూ సందిగ్ధంలోనికి నెట్టేస్తున్నాయి. ఈ పరిస్థితులను మార్చాల్సిన అవసరం ఉన్నా పాలకుల ఉనికి, అవినీతి సామ్రాజ్యాల విషవలయం అందుకు సన్నద్ధంగా లేదు. జవాబుదారీతనంలేని పాలకులను ప్రశ్నించాల్సిన, అ జరుగుతున్న అంశంపై లోటుపాట్లు ప్రజలు గమనిస్తున్నారనే ఆలోచన కల్పించాల్సిన వారే స్వార్థంతో నిజాన్ని కప్పేయడం వెరశి సమాజానికి అన్యాయం చేస్తున్నాయి.

ప్రసారమాధ్యమాలు మారుతున్న కాలానికి అనుగుణంగా ఎన్నో మార్పులకులోనయ్యాయి. గతంలో ఈ వార్తలన్నీ కాగితాలపై ముద్రణ ద్వారా ప్రచురితమయ్యేవి. ఇప్పుడవి పూర్తిస్థాయి వార్తా మాధ్యమాలుగా దృశ్యాలను కూడా ఎప్పటికప్పుడు చూపించగలిగేవిగా రూపాంతరం చెందాయి. కానీ గతంలో చూపించిన విలువలు మాత్రం చూపించ లేకపోతున్నాయనడంలో సందేహమే లేదు. 24 గంటలూ వార్తావిశేషాలను ప్రచారం చెయ్యడానికి తగినన్ని అంశాలు ఉండాలి కదా.. !! ఈ 24 గంటల ప్రసార మాధ్యమాలు మొదలైనప్పటి నుండీ జరుగుతున్న వింతలు వ్యక్తపరచడానికి సామాన్యుడి శక్తి సరిపోదనడంలో అతిశయోక్తిలేదు. వ్యక్తులు వారి జీవితాలను కూడా వార్తాంశంగా మారుస్తూ వారి మానసికస్థితిపై అలజడి రేపుతున్న ఈనాటి పాత్రికేయ విలువలు సామాన్యుడికి ఒక పట్టాన అర్థం కావు.

ఎక్కడ అవినీతి విజృంభిస్తుందో అక్కడ వారి ఎదుగుదలకు బాటలు వేసుకునే చర్యలు ఈ వార్తామాధ్యమాలు చేపడుతున్నాయనే లోగుట్టు కూడా ప్రజలలో బలంగానే నాటుకు పోయింది. వ్యక్తిత్వహననం, అసాంఘిక కార్యక్రమాలపై విస్తృతమైన ప్రచారం, వార్త యొక్క నిడివిపై, ప్రసారంపై ఏ విధమైన నియంత్రణ లేకపోవడం ఇలా ఎన్నో అంశాలు ఆ 24 గంటల యొక్క జరుగుబాటుకి అందిన విశేషాలుగా పరిణమించాయి. జర్నలిజం యొక్క నైతికతపై నీలిమేఘాలు కమ్ముకుంటున్న ఈ క్రమంలో జరిగిన/జరుగుతున్న సంఘటనల పైన వాటి యధార్థ పరిస్థితులపై కూడా అనుమానాలు వ్యక్తపరిచే రోజులు వచ్చాయి.

ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే ప్రభుత్వాలే వారి పరిపాలనను పొగుడుకునేందుకు అంతా బ్రహ్మాండంగా జరుగుతుందని నమ్మబలికేందుకు, వచ్చే రోజులన్నీ అభివృద్ధికి తార్కాణాలుగా అభివర్ణిస్తూ ఎవరి బాకా వారు ఊదుకుంటున్నారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఇరువురూ ఈ సొంత బాకాను ఊదుకోవడంలో పోటీపడుతూ అసలు

## ఎడిటోరియల్

నిజాన్ని పక్కదోవపట్టిస్తూ ప్రజల్ని వెర్రి వారిని చేస్తున్నారు. ఈ ప్రసారమాధ్యమాల తోడులేని వారి సామాజిక సేవ, చైతన్య దృక్పథం పూర్తిస్థాయిలో ప్రజలలోకి వెళ్లడానికి అవకాశాలు ఉండడం లేదు. కొన్ని సాంఘిక ప్రసార మాధ్యమాల వల్ల తెలియపరుచుకునే అవకాశం కలిగినా అది జనంలోకి చేరేందుకు సమయం పడుతుంది. ఫలితాలు ఆశించినంతగా ఉండడం లేదు.

ప్రభుత్వాలు జనానికి కల్పించాల్సిన ఉపాధి అవకాశాల మీద కాక వారు పన్నుల రూపంలో వసూలు చేసి తిరిగి వాటితోనే జనాకర్షక పథకాలతో విస్తృత ప్రచారం కల్పించుకుని నెట్టుకొస్తున్నారు. పూర్తిగా వ్యాపార ధోరణిలో మారిపోయిన ఈ వార్తా ప్రసారమాధ్యమాల నుండి జనం కోసం, వారి చైతన్యం కోసం ఏదో చేస్తారనుకునే రోజులు అడుగంటిపోతున్నాయి. నియంత్రణ లేకపోవడం, వారిని ఎదురుతిరిగే పరిస్థితులు లేకపోవడం వల్ల నేటి జర్నలిజం వారి అర్థికస్థితిని మెరుగుపరుచుకొనే విషయాన్ని ముడిపెట్టుకుని సమాజాన్ని కోలుకోలేని స్థితిలోనికి నెట్టివేస్తున్నారు. అరకొరగా స్వాతంత్ర్య ఫలాలను అందించాలనుకునే వారి ప్రతిఘటన అడవిలో ఆక్రందనగా మిగిలిపోతుంది. అవినీతి సామ్రాజ్యాల నిర్మాణాలకు వంతపాడుతూ సాగుతున్న ఈ జర్నలిజం నిజం వైపు నిలబడి సమాజాన్ని కాపాడుకోవాలి.. లేకుంటే మొదటి ముద్దాయిగా చరిత్రలో చెప్పుకోకపోయినా వారి మనసుల్లో దోషులం తామేనని దూషించుకుంటూ మిగిలిపోతారు.

ఇప్పటికైనా మనదేశ వార్తాప్రసార మాధ్యమాలు జాతి ఔన్నత్యాన్ని కాపాడుకోవడానికి కంకణం కట్టుకోకపోతే.. పూర్తిగా నిర్వీర్యమైపోయిన సమాజంలో వారి ప్రచారాలు, ప్రయాసను ఎవరూ గుర్తించలేరు. మేలుకోకపోతే ముప్పుతప్పదు. గతం చెబుతున్న చరిత్రల అవేశాన్ని నింపుకుని సమాజంకోసం బలమైన వేదికగా ఈ మాధ్యమాలు నిలబడాలి. ప్రజలకోసం తామున్నామని అన్యాయంపై కలబడాలి.

భాను శ్రీమేఘన..
భానుడు (ట్విట్టర్ ఐడి) : @ravikranthi9273



# వట్రపాలెం ప్రజలని మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం

**- 30వ రోజు పవనన్న ప్రజాబాటలో**
**జనసేనపార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్**



**సూళ్లూరుపేట, (జనస్వరం) :** సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని వట్రపాలెంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో 30వ రోజు పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామమాత్రపు సిమెంట్ రోడ్లు కాలువలు కట్టించి ప్రజల ప్రాణాలతో ఈ వైసీపీ ప్రభుత్వం ఆడుకుంటోందని ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. అంతర్గత రోడ్లు వేయకుండా, వర్షపు నీరు కానీ డ్రైనేజీ నీరు కానీ బయటకు వెళ్లడానికి వీలులేకుండా చేశారని, అర కొర పనులతో వట్రపాలెం ప్రజల్ని అధికార పార్టీ మోసం చేస్తోందని ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. బురదమయమైన రోడ్లు, డ్రైనేజీ నీరు, పేరుకు పోయిన చెత్త మధ్యలోనే మేము జీవనం సాగిస్తున్నాము, చిన్న పెద్ద అందరం తరచుగా జబ్బుల బారిన పడుతున్నాం అని, మమల్ని ఏ నాయకుడు పట్టించుకోవట్లేదు అని స్థానిక ప్రజలు ఉయ్యాల ప్రవీణ్ ముందు ఆవేదన వ్యక్తం చేసారు. మా ప్రాతానికి వార్డ్ మెంబర్ ఎవరో కూడా మాకు తెలియదు అని ఇక్కడి ప్రజలు ఉయ్యాల ప్రవీణ్ తో తెలిపారు. అంగన్ వాడి కేంద్రం భవనం కూడా శిధిలావస్తలో డ్రైనేజి నీల మధ్యలో ఉందని స్థానికులు తెలిపారు. అర్హులకు ఇల్లు కట్టుకోవడానికి సహాయం చేయకుండా అధికార పార్టీ అండ ఉండి సొంత ఇల్లు ఉన్నవారికి కూడా ప్రభుత్వ సహాయం అందుతోందని ఈ ప్రాంత వాసులు ప్రవీణ్ కి తెలియజేసారు. ఎన్ని పార్టీలు అధికారంలోకి వచ్చిన వట్రపాలెం ప్రజల జీవితాల్లో మార్పు రాకపోగా రోజు రోజుకి దయనీయంగా మారుతోందని తెలిపారు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వట్రపాలెం ప్రాంతాన్ని సూళ్లూరుపేట మున్సిపాలిటీకి తలమానికంగా అభివృద్ధి చేస్తాం అని ఉయ్యాల ప్రవీణ్ హామీ ఇచ్చారు.

## జనసైనికుడి కుటుంబానికి పరామర్శ



**భీమిలి (జనస్వరం) :** భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం, కృష్ణాపురం గ్రామంలో ఎలెక్ట్రిక్ షాక్ తగిలి మృతి చెందిన జన సైనికుడు పైడి నాయుడు కుటుంబాన్ని భీమిలి నియోజకవర్గ ఇంచార్జి డా. సందీప్ పంచకర్ల, పద్మనాభం మండల జనసేన పార్టీ నాయకులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. త్వరలో పవన్ కళ్యాణ్ తరపున మృతి చెందిన పైడి నాయుడు కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తామని భరోసా కల్పించడం జరిగింది. తక్షణ సహాయంగా జనసేన పార్టీ నాయకుడు శివ కృష్ణ 5 వేల రూపాయల సహాయాన్ని డా. సందీప్ పంచకర్ల చేతులు మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేనపార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం

**పుట్టపర్తి, (జనస్వరం) :** పుట్టపర్తి నియోజకవర్గం కేంద్రంలోని పెడబల్లి మేజర్ పంచాయితీలో జనసేనపార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం మరియు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరామి రెడ్డి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళి, ప్రధాన కార్యదర్శిలు పత్తి చంద్రశేఖర్, బొబ్బరం శ్రీనివాస్, అబ్దుల్ జనసేన జెండా ఆవిష్కరణ చేసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి పలువురు యువకులు జనసేన పార్టీలో చేరడం జరిగింది. వీరికి పార్టీ నాయకులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వెంకటేష్ నాయక్, శ్యాంసుందర్, పుట్టపర్తి మండల కన్వీనర్ పెద్దన్న, కొత్తచెరువు మండల కన్వీనర్ పూల శివప్రసాద్, గిరి, నందీస్, కృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, సురేష్, అనంతపురం నగర కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, ఒడిసి మండల కన్వీనర్ మేకల ఈశ్వర్, అనంతపురం రూరల్ కన్వీన గంటా రామాంజనేయులు, వీర మహిళలు జనసేన నాయకులు జన సైనికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## పథకాలు తీసేసారయ్యా..!

### పవనన్న ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద వాపోయిన ప్రజలు



**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయ కులు కేతం రెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట 111వ రోజున 13వ డివిజన్ బాలాజీనగర్, మైత్రీ వాటర్ ప్లాంట్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగి ప్రజాసమస్యల అధ్యయనం చేసిన కేతం రెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమవంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరో సా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది చేయూత పథకం క్రింద 18వేలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కరెంట్ బిల్లుని సాకుగా చూసి ఆపేసిందని పలువురు వాపోయారు. ఉమ్మడి కుటుంబాల్లో కరెంట్ బిల్లు 300 యూనిట్లు దాటడం సహజమేనని, ఆ కారణాన్ని చూపి పథకాన్ని నిలిపివే యడం సమంజసమా అని పలువురు మహిళలు ప్రశ్నించారు. సీఎం జగన్ ఇచ్చే పథకాలకు అర్హత సాధించాలంటే పేదరికం ఒక్కటే సరిపోదా, కుటుం బాన్ని కూడా విడిచిపెట్టి బ్రతకాలా అని కొందరు మహిళలు ఎద్దేవా చేశారు. సమస్యను క్షుణ్ణంగా విన్న కేతంరెడ్డి మాట్లాడుతూ చేయూత పథకం క్రింద ఒక్కో మహిళకు నాలుగు సంవత్సరాల్లో ఒక్కో ఏడాది 18750 రూపాయల చొప్పున మొత్తం 75వేల రూపాయలు ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం అనేకమంది కి ఒక్క ఏడాది ఇచ్చి చేయి దులుపేసుకుని, మరుసటి ఏడాది నుండి ఆపేసిం దని దుయ్యబట్టారు. ఒక ఏడాది పేదోళ్లయిన ప్రజలు, మరుసటి ఏడాదికి డబ్బున్న వారిగా మారిపోయారా అని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చడంలో జగన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజలం దరూ ఎప్పుడు ఎన్నికలు జరిగినా గాజు గ్లాసు గుర్తుకి ఓటేసి పవన్ కళ్యాణ్ని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**భీమిలి, (జనస్వరం) :** భీమిలి నియోజకవర్గంలో ఇంఛార్జి డా. సందీప్ పంచకర్ల ఉపా ధ్యాయ దినత్సవం సందర్భం గా ప్రభుత్వ ఉపాధ్యాయులకు పవన్ కళ్యాణ్ తరుపున జన సేన పార్టీ అధికారంలోకి రాగానే CPS రద్దు చేస్తాం అని హామీ ఇచ్చారు. తదనంతరం ఉపాధ్యాయ వృత్తికి జనసేన పార్టీ ఎల్ల పుడూ గౌరవం పెరిగే విధంగా ముందుకు వెళ్తామని తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నాయకులు బీ వీ. కృష్ణయ్య, శ్రీనుబాబు, నగోతి నాయుడు, పిల్లా శ్రీను, సంతోష్ నాయుడు, నాని, వీ శ్రీను, అనిల్ వీర మహిళలు పోతిన అనురాధ, త్రివేణి, బంగారు నాయుడు, పద్మనాభం మండల నాయకులు, 98 వ వార్డు నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# నారీస్వరం

## రాజకీయ చదరంగంలో “రాజధాని”

పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వ శాఖలన్నీ ఒకే చోట కేంద్రీకృతమై రాష్ట్రానికి రాజకీయ చదరంగంలో పావుగా మారిపోయింది. స్థిరమైన రాజధాని లేక దగా పడింది ఆంధ్రప్రదేశ్ మాత్రమే. స్వాతంత్ర్యానికి పూర్వం ఆంధ్ర రాష్ట్రంగా ఉన్నప్పుడు మద్రాసు ప్రెసిడెన్సీ, ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం కారణంగా కొంతకాలం కర్నూలు రాజధానిగా ఉంది. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుండి హైదరాబాద్ రాజధానిగా ఉంది. 2014 నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం 6 నెలల తర్వాత శాసన సభలో అన్ని రాజకీయ పార్టీల అంగీకారంతో గుంటూరు – విజయవాడ ప్రాంతంలో రాజధాని నిర్మించటానికి, అమరావతి అని పేరు నిర్ణయం జరిగింది. 2015 నుండి ల్యాండ్ పూలింగ్ విధానంలో రాజధాని కొరకు భూసేకరణ మొదలు పెట్టారు. గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని 29 గ్రామాలనుండి 33 వేల ఎకరాల తమ సారవంతమైన వ్యవసాయ భూములను ప్రభుత్వానికి ఇచ్చారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు ఇచ్చిన రైతులకు10 సంవత్సరాల పాటు పరిహారం ఇస్తామని, ప్రతి సంవత్సరం పరిహారాన్ని 10% పెంచుతామని ప్రభుత్వ వాగ్దానం చేసింది. 2015 అమరావతి రాజధానిగా శంకుస్థాపన ప్రధాని చేతుల మీదుగా జరిగింది. 2017 నుండి అమరావతి కేంద్రంగా తాత్కాలిక భవనాల్లో పరిపాలన మొదలు పెట్టారు.

2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ వికేంద్రీకరణ, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి అంటూ పరిపాలన వికేంద్రీకరణ కొరకు అమరావతిని కేవలం శాసన రాజధానిగా పరిమితం చేసి, విశాఖ పట్నం కార్యనిర్వాహక రాజధానిగా, కర్నూలు న్యాయ రాజధానిగా 3 రాజధానులు అంటూ ప్రకటించింది. అమరావతి అభివృద్ధి కొరకు ఏర్పాటైన రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ(%జ=ణూ%) బిల్లును రద్దు చేసింది. అమరావతికి భూములిచ్చిన రైతులు, అమరావతి ప్రాంతపు ప్రజలు వ్యతిరేకించి ఉద్యమం చేపట్టారు, న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై ఏపీ హైకోర్టు తొలిదశలో ప్రభుత్వ శాసన ఉత్తర్వుల అమలుపై తాత్కాలిక నిరోధం విధించింది. విచారణ జరుగుతున్నప్పుడు, ప్రభుత్వం మూడు రాజధానుల బిల్లులను రద్దు చేసి గత %జ=ణూ% బిల్లును అమలులోకి తెచ్చే బిల్లును ఆమోదించింది. అదే సమయంలో త్వరలో లోపాలు లేని మూడు రాజధానుల మెరుగైన బిల్లును ప్రవేశపెడతామని ప్రభుత్వం ప్రకటించింది. 2022 మార్చి 3 నాడు ఉన్నత న్యాయస్థానం త్రిసభ్య ధర్మాసనం, రాజధాని వికేంద్రీకరణ చెల్లదని, అమరావతినే రాజధానిగా అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని, %జ=ణూ%ని ఆదేశిస్తూ తీర్పు ఇచ్చింది.

ప్రభుత్వం కానీ ప్రభుత్వ అధికారులు కానీ రాజ్యాంగ బద్ధంగా చేయాల్సిన తప్పనిసరి విధులను చేయకపోతే, ఆ పనులను తప్పక చేయాలి అని ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను జారీ చేస్తే “మాండమస్” అంటారు. హైకోర్టు, సుప్రీంకోర్టులకు మాత్రమే ఉండే అత్యున్నత అధికారం ఇది. ఇలాంటి తీర్పులను కోర్టులు చాలా తక్కువ సందర్భాల్లో ప్రభుత్వం అన్యాయం చేస్తున్నప్పుడు మాత్రమే మాండమస్ తీర్పులు ఇస్తుంటాయి. ఇలాంటి తీర్పులు వస్తున్నాయి అంటే ప్రభుత్వ పని తీరు ఎలా ఉందో, ప్రజా కంటక విధానాలు అమలు చేస్తున్నారో అర్థం అవుతుంది.

భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయడానికి వేరే దారి లేదని హైకోర్టు తీర్పు ఇస్తే, ఇలాంటి తీర్పు ఇవ్వడం సరి కాదని న్యాయవ్యవస్థపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి స్పందించారు అంటే అమరావతి పై ఉన్న అయిష్టం, వ్యతిరేకతని అర్థం చేసుకోవచ్చు.

తీర్పు వచ్చి నెలలు గడుస్తున్నా ఏపీ ప్రభుత్వం నుండి 3 రాజధానుల పై ఎలాంటి స్పందన లేదు, అటు కోర్టు తీర్పును సవాల్ చేయలేదు. ఇటు కొత్త బిల్లు పెట్టే అవకాశం లేదు. ఏ విధంగా అయినా 3 రాజధానులకు ఎలాంటి చట్టబద్ధత వచ్చే అవకాశం లేదు.

అమరావతి నిర్మాణానికి రాజధాని కోసం భూసమీకరణ ప్రక్రియ మొదలైనప్పటి నుంచి ఇప్పుడు రాజధాని పరిరక్షణ వరకూ ప్రతి దశలోనూ రైతుల పక్షాన గొంతు వినిపించిందీ, ఒకే మాటపై నిలిచిందీ జనసేన పార్టీ మాత్రమే.

10 సంవత్సరాలు ఉమ్మడి రాజధాని వదులుకొని, మన హక్కుని కాదనుకుని వదిలి పారిపోయి మనకి అన్యాయం చేశారు అని మద్దతు ఇచ్చిన పార్టీని ప్రజా ప్రయోజనాల కోసం నిలదీసింది పవన్ కళ్యాణ్ గారు మాత్రమే. ఎన్నో ఒప్పందాలు, ఏవేవో కమిటీలు, విడిపోవటం, కలవడం, కలిసి విడిపోవటం. ఏది ఏమైనా రాజధాని ఎప్పుడూ మోసపోయి వంచించబడి దగా పడింది.

- నారీస్వరం

## గల్ఫ్ సేన - జనసేన ఆధ్వర్యంలో నాసేన కోసం నా వంతు కమిటీ సభ్యులతో జూమ్ సమావేశం




**న్యూస్ (జనస్వరం) :** నా సేన కోసం నా వంతు జనసేన పార్టీ కు అండగా గల్ఫ్ సేన జనసేన కార్యక్రమంలో భాగంగా సౌదీ అరేబియా, కువైట్,ఒమన్, బహ్రెయిన్, యూఏఈ, ఖతార్ దేశాల ఐక్య వేదిక గల్ఫ్ సేన జన సేన పార్టీ ఆదేశాల మేరకు 09.09.2022 నాడు "నా సేన కోసం నా వంతు" కార్యక్రమం జూమ్ మీటింగ్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మరియు నా సేన కోసం నా వంతు కమిటీ ప్రెసిడెంట్ మహేంద్ర రెడ్డి, కమిటీ కన్వీనర్ ఉదయ్ శ్రీనివాస్, కో కన్వీనర్ రుక్మిణీ, ఐటీ విభాగం నుంచి సంజయ్, కమిటీ మెంబర్ రవి కుమార్ పాల్గొన్నారు.. గల్ఫ్ సేన జన సేన నుంచి ఆరు దేశాల కో ఆర్డినేటర్లు మరియు కోర్ మెంబెర్స్ సుమారుగా 100 మంది ఈ జూమ్ మీటింగ్ లో పాల్గొన్నారు. మహేంద్ర గారు నా సేన కోసం నా వంతు గల్ఫ్ లో ఉన్న జన సైనికులను అందరినీ కలుపుకొని ఎలా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని వెళ్ళాలో స్పష్టమైన దిశ నిర్దేశాలు చేశారు.. పార్టీ అధ్యక్షులు వారు పార్టీ కోసం కష్ట పడుతున్న ఎన్నారైలను గుర్తించి, త్వరలోనే ఎన్నారై కమిటీని ప్రకటిస్తారు.. ఆ కమిటీ ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలి అని కోరారు. అందుకోసం అధ్యక్షులు వారు కసరత్తు చేస్తున్నట్లు తెలియ చేశారు. ఈ సందర్భంగా ఆరు గల్ఫ్ దేశాల నుంచి సుమారుగా అయిదు వేల మందిని నా సేన కోసం నా వంతు కార్యక్రమంలో భాస్వామ్యులను చేస్తామని గల్ఫ్ సేన జన సేన సభ్యులు రాష్ట్ర కమిటీకి తెలియచేశారు.. అయిదు వేల మందిని భాగస్వామ్యులను చేసే కార్యక్రమాన్ని గల్ఫ్ దేశాల్లో ఎలా ముందుకు తీసుకుని వెళ్ళాలో సభ్యులు మధ్య చర్చ జరిగిన అనంతరం, కార్యాచరణ రూపొందించారు. నా సేన కోసం నా వంతు కమిటీ సభ్యులు అందరూ, గత నాల్గు సంవత్సరాలుగా పార్టీ నీ బలోపేతంలో భాగస్వాములుగా ఉన్న గల్ఫ్ సేన జన సేన సభ్యులు అందరికీ పేరు పేరున దన్యవాదములు తెలియ చేసారు. రాజకీయాల్లో మార్పు కోసం, భావి తరాల బంగారు భవిష్యత్తు కోసం, నిత్యం ప్రజల పక్షాన నిరంతరం శ్రమిస్తున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కి, జనసేన పార్టీ అండగా నిలబడాలని, పార్టీలో భాగస్వాములు అయ్యేందుకు విరాళాలు అందిద్దాం అని, మరింత బలంగా వ్యవస్థ మార్పు కోసం పోరాడుదాం అని గల్ఫ్ సేన జన సేన సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి జనసైనికుడికి, పార్టీకి అండగా నిలబడి విరాళాలు అందిస్తున్న ప్రతీ ఒక్కరికీ పేరుపేరున గల్ఫ్ సేన జనసేన కృతజ్ఞతలు తెలియజేసారు.

## నెల్లూరులో "నా సేన కోసం నా వంతు"

**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు జిల్లా అధ్యక్షుడు సీ.మనుక్రాంత్ రెడ్డి సూచనలతో ప్రోగ్రాం కమిటీ రాష్ట్ర కార్యదర్శి, కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నెల్లూరు నగరం కూరగాయల మార్కెట్ లో వ్యాపారులు వద్ద పార్టీ విధానాలు, పవన్ కళ్యాణ్ సేవల గురించి తెలిపి పార్టీ నిర్దేశించిన ఫోన్ నంబర్ కి మార్కెట్ లో వర్తకులు, కూరగాయలు కొనేందుకు వచ్చిన వారి ద్వారా నా సేవ కోసం నా వంతులో చేర్చబడింది. ఈ కార్యక్రమంలో జనసేన నగర ప్రధాన కార్యదర్శి ఈ.సురేష్, యూ.రమేష్, ఏ.జీవన్, చక్రి, నరేంద్ర, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాళ్లను తాకుతున్న కన్నీటి వరద!

(మొదటిపేజీ తరువాయి)

అనాథలను చేసి వెళ్లిపోయాడని మనోహర్ ఎదుట ఆమె బోరున విలపించారు. మినీ అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్తగా పని చేస్తున్న తనకు నెల వారీ ఇంటి నిర్వహణకు కూడా ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, ఇద్దరు చిన్నారుల భవిష్యత్తు ఏమైపోతుందోనంటూ ఆమె వాపోయారు. ఈ సందర్భంగా మనోహర్ ఆమెతో మాట్లాడుతూ– ప్రభుత్వం నుంచి కౌలు రైతులు ఆత్మ హత్యకు పాల్పడితే 7 లక్షల రూపాయలు పరిహారం వస్తుందని, మీకు అది ఏమైనా అందిందా అని ఆరా తీశారు. 2021 ఆగస్టు నుంచి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ పరిహారం కోసం తిరుగుతున్నానని, ప్రతి కార్యాలయం అధికారి తమకు సంబంధం లేదని పంపిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని కార్యాలయాలు తిరగలేక విసుగు పుట్టిందని ఆమె చెప్పారు. ఇవ్వాల్సిన పరిహారాన్ని సైతం అధికారులు రాకుండా చేస్తున్నారంటూ.. మీరే ఆదుకోవాలి అంటూ మనోహర్ దగ్గర వాపోయారు. ప్రభుత్వం నుంచి తమకు ఒక్క రూపాయి కూడా పరిహారం అందలేదని, కౌలు రైతు చనిపోయిన తర్వాత త్రిసభ్య కమిటీ కూడా రాలేదని, కేవలం కానిస్టేబుల్ వచ్చి వెళ్ళాడని ఆమె చెప్పారు. తమ కుటుంబాన్ని పవన్ కళ్యాణ్ ఆదుకోవాలని ఆమె కోరారు. జనసేన పార్టీ చేపట్టిన కౌలు రైతుల భరోసా యాత్ర ద్వారా కచ్చితంగా ఆదుకుంటామని, చిన్నారులు కార్తికేయ, లక్ష్మీ నాగ దుర్గ చదువు బాధ్యతను తీసుకుంటామని మనోహర్ భరోసా ఇచ్చారు. కౌలు రైతుల పరిహారం విషయంలో ప్రభుత్వం ఇష్టానుసారం వ్యవహరిస్తోందని, తమకు కావలసిన వారికి మాత్రమే పరిహారం ఇవ్వడం ఈ ప్రభుత్వ వ్యవహార శైలిని బయటపెడుతుందన్నారు.

**– కొల్లిపర చెక్ డ్యామ్ మన ఉమ్మడి ఆశయం**

తెనాలి నియోజకవర్గం, కొల్లిపరలో చెక్ డ్యామ్ నిర్మించాలని గతంలో ఎప్పటినుంచో అనుకున్నాం. దీనివల్ల రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని భావించాం. దీనికి గతంలో ప్రతిపాదనలు పంపినా, అది సాకారం కాలేదని నాదెండ్ల మనోహర్ చెప్పారు. కొల్లిపర గ్రామంలో పలువురు రైతులను కలిశారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామం నుంచి ఇటీవల జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిన వి.ఎస్. రామిరెడ్డి, చాగంటి సుబ్బారెడ్డిల ఇళ్లకు వెళ్లి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో మనోహర్ మాట్లాడుతూ "రాజకీయాలను ఎన్నికల సమయంలో చూసుకోవచ్చు. ఇప్పుడు మాత్రం పార్టీలకు రాజకీయాలకు అతీతంగా కలిసి పని చేద్దాం. కచ్చితంగా కొల్లిపరకు అవసరమైన సాగు, తాగునీరు అందించేలా పనిచేద్దాం. స్థానిక గ్రామాభివృద్ధి అందరి ధ్యేయంగా ముందుకు వెళ్ళాం.. అంతా కలిసి కట్టుగా పని చేస్తే, అందరూ కలిసి వస్తారు. గతంలో తలపెట్టిన సుమారు రూ. 300 కోట్ల పనులకు ఇప్పటివరకు గ్రహణం వీడ లేదు" అన్నారు. కొల్లిపర తర్వాత అత్తోటలో శ్రీ రాజగోపాలచార్యులు ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక శివాలయంలో వినాయకుడి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్ బేగ్, గుంటూరు జిల్లా కార్యదర్శులు ఎరికల రాంబాబు, గుంటూరు కృష్ణ మోహన్, చదలవాడ వేణుమాధవ్, పార్టీ నేతలు తోటకూర వెంకట రమణారావు, యర్రు వెంకయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కేదారిపురంలో జనసేనపార్టీ జెండా ఆవిష్కరణ

**ఇచ్ఛాపురం, (జనస్వరం) :** ఇచ్ఛాపురం నియోజకవర్గం కేదారిపురం పంచాయితీలో తిప్పన దుర్యోధన రెడ్డి నీలవేణి దంపతుల ఆధ్వర్యంలో జనసైనికులు దీన బంధు శెట్టి తన స్వంత స్థలంలో కుటుంబ సభ్యులు, జనసైనికులు పవన్ రాజా, కాకినాడ సంతోష్, బొర మోహన్ రెడ్డి, పంచాయితీ జనసైనికులు సహకారంతో జనసేనపార్టీ జెండా స్థూపం నిర్మించడం జరిగింది. ఇచ్ఛాపురం జనసేన ఇంఛార్జి దాసరి రాజు, జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తిప్పన దుర్యోధన రెడ్డి, జన సేన రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి నాగుల హరి బెహరా చేతుల మీదగా పండగ వాతావరణంలో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. తదుపరి జనసేన క్రియాశీలక సభ్యులకు ప్రమాద భీమా కిట్లు పంపిణీ చేశారు. అలాగే జనసేనపార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలుకు ఆకర్షితులై కేదారిపురం పంచాయితీకి చెందిన దాదాపుగా 25 కుటుంబాలకు చెందిన గ్రామస్తులు, మహిళలు, వృద్ధులు జనసేనపార్టీలో చేరారు. వీరికి దాసరి రాజు, తిప్పన దుర్యోధన నీలవేణి రెడ్డి, హరి బెహరా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దాసరి రాజు మాటాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అయినా ఇంకా మనం మంచి రోడ్లు కోసం, నాణ్యమైన విద్య, సరైన వైద్యం వంటి మౌళిక సదుపాయాల కోసం పోరాడాల్సి వస్తుంది, అధికార పార్టీ సంక్షేమ పథకాల పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్నారు. కేవలం సంక్షేమ పథకాలు




ద్వారా అభివృద్ధి జరగదు అని, ఉపాధి లేదు యువతికి ఉద్యోగాలు లేవు అని జనసేన ప్రభుత్వం స్థాపిస్తే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితేనే మన బతుకులు బాగు పడతాయన్నారు. దుర్యోధన రెడ్డి మాట్లాడుతూ కేదారిపురం పంచాయితీలో డ్రైనేజీ సమస్య చాలా ఉంది పట్టించుకునే నాథుడే లేడని, రేవు కోసం అనుమతులు అడిగిన పట్టించుకోవడంలేదని, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రేవు సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తాం అని, మంచి నీటి సమస్య కూడా ఇక్కడ ఎక్కువ ఉందని, అవినీతి లేని రాజకీయం చూడాలంటే జనసేన పార్టీకి అవకాశం ఇవ్వాలని అన్నారు. హరి బెహరా మాట్లాడుతూ నియోజక వర్గ సమస్యలు తీరాలంటే ఇక్కడ మంచి నాయకత్వం అవసరం అని, కొత్తవారికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, ఇచ్ఛాపురం మున్సిపాలిటీ ఇంఛార్జిలు, వీర మహిళలు, జనసైనికులు భారీగా పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి

**తెలంగాణ, (జనస్వరం) :** భైంసాలోని ఐలమ్మ గద్దె వద్ద రజక సంఘల సమితి కో కన్వీనర్ సుంకెట పోషెట్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు రాజకీయ నాయకులు జనసేనపార్టీ, టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, ప్రజా సంఘాలు, అన్నా బాహు సాటే కమిటీ, అంబేద్కర్ సంఘం, భౌద్ధ సంఘం, యస్ సి, యస్ టి, బిసి సంఘం, యంఆర్‌పియస్, ఉద్యోగ సంఘం, నిరుద్యోగ జేఏసి, కార్మికులు పాల్గొన్నారు. ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నినాదా లతో నివాళులర్పించారు. వారు మాట్లా డుతూ తెలంగాణ ప్రాంతంలో ఆనాటి కాలంలో దొరల, భూస్వాముల నైజం నవాబు పరిపాలనలో ప్రజల ఆస్తులను పండించిన పంటను దౌర్జన్యంగా దోచు కోవడాన్ని వ్యతిరేకిస్తూ కొంగు నడుముకి చుట్టి కొడవలి చేత బట్టి వీరోచిత పోరా టం చేసి అణగారిన ప్రజలకు భూమిని పంపిణీ చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అదేవిధంగా ప్రజలు తమ హక్కుల కోసం ధైర్యంగ నిలబడి ఎవరికి భయపడకుండా ఇప్పుడున్న భారత రాజ్యాంగాన్ని ఆయుధంగా చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ట్యాంక్ బండ్ పైన ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సంత్ గాడ్గే బాబా జయంతి వర్ధంతిలను అధికారికంగా ప్రకటించి స్వచ్ భారత్ మూల పురుషుడి ని గౌరవించాలని ఆయన పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. సుంకేట పోశెట్టి, దర్మాజి చంద్ర్, గిరినాత్, నామధ్కర్, దిగంబర్, గొనేకర్ శంకర్, యశ్వంత్ బాన్సొడే, అశోక్ అద్వకేట్, గంగారాం, గౌరోల్ల దిగంబర్, అనిల్, కొత్తూరు శంకర్, సుంకెట మహేష్ బాబు, సర్పంచులు, పొషెట్టి, వినోద్, తుము రాజేశ్వర్, చౌహాన్, రఘువీర్, సుదర్శన్, లింగం, కపిల్, దండ్ల శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## "జేపస్పీ గ్లోబల్ టీం"తో జనసేనపార్టీ పీఏసీ సభ్యులు, ధర్మవరం ఇంచార్జ్ చిలకం మధుసూధన్ రెడ్డితో జూమ్ కాల్ సమావేశం

**న్యూస్ (జనస్వరం) :** జేఎస్పీ గ్లోబల్ టీం సభ్యులు సురేష్ వరికూటి అధ్యక్షతన వివిధ దేశాల ఎన్ఆర్ఐ జనసైనికులతో జూమ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ చిలకం మధుసూధన్ రెడ్డి గారు హాజరయ్యారు. చిలకం మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ వివిధ దేశాల జనసైనికులతో జూమ్ సమావేశం కావడం చాలా ఆనందంగా ఉన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అరాచకపాలన ఎక్కువ అయిందని, వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు జనసేనపార్టీ క్షేత్ర స్థాయిలో బలంగా పోరాడుతున్నదన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీ బలోపేతం కోసం " సేవ్ ధర్మవరం " అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నామని అన్నారు. ధర్మవరం స్థానిక ఎమ్మెల్యే కేతంరెడ్డి చేసే అరాచక పాలన గురించి, ఆయన




నిర్వహించే "గుడ్ మార్నింగ్ ధర్మవరం" కార్యక్రమం భాగోతం గురించి తెలియజేశారు. వైసీపీ ఎమ్మెల్యే యొక్క అక్రమాలను నిలదీస్తూ, ధర్మవరం నియోజకవర్గ ప్రజలను చైతన్యవంతంగా తీసుకెళ్తున్నామని అన్నారు. జనసేన పార్టీ నిర్వహిస్తున్న కౌలు రైతు భరోసా యాత్ర, జనవాణి ఇతర కార్యక్రమాలు ప్రజలలో మంచి స్పందన వస్తోందని అన్నారు. రాయలసీమలో ఎంతో మంది నాయకులు సీయంలు వస్తున్నారు, పోతున్నారు. కానీ, రాయలసీమ అభివృద్ధి శూన్యం అని చెప్పాలి. నిరుద్యోగ యువత పక్క రాష్ట్రాలకు వలస వెళ్ళడం బాధాకరం. జనసేన పార్టీ అధికారంలోకి రాగానే రాయలసీమను అభివృద్ధి చేయడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అలాగే ఎన్నారై జనసైనికులు పార్టీ కోసం ఆర్థికంగా నిలుస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ క్షేత్ర స్థాయిలో వెళ్ళేలాగా బలమైన కార్యక్రమాలు చేపట్టబోతున్నామని అన్నారు. అక్టోబర్ 5 నుండి పవన్ కళ్యాణ్ యాత్ర కూడా ప్రజలలో మార్పు తెచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అలాగే నా సేన కోసం నా వంతు కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. వివిధ నియోజకవర్గ ఎన్ఆర్ఐ జనసైనికులు తమ సందేహాలను మధుసూధన్‌ని అడగ్గా వారికి ఓపికతో సమాధానాలు ఇచ్చారు.

# కేసీఎన్ గుంట గ్రామంలో 31వ రోజు పవనన్న ప్రజాబాట

**- గురువులను వేదిస్తే చరిత్రహీనులుగా మిగిలిపోతారు**

**- రాష్ట్రంలో కళావిహీనంగా మారిన గురుపూజోత్సవం**

**- ఉపాధ్యాయుల సానుకూల డిమాండ్లకు జనసేన సంపూర్ణ మద్దతు**

**- జనసేనపార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్**



**సూళ్లూరుపేట, (జనస్వరం) :** గురువులను వేధించిన వారంతా చరిత్రహీనులుగా మిగిలిపోతారని జనసేనపార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్ ఉయ్యాల ప్రవీణ్ పేర్కొన్నారు. సోమవారం సూళ్ళూరుపేట మండల పరిధిలోని కేసీఎన్ గుంట గ్రామంలో 31వ రోజు పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగిన ఉయ్యాల ప్రవీణ్ ప్రజల సమస్యలను తెలుసుకుని అండగా ఉండి పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ సమాజ ఉన్నతికి ఉపాధ్యాయులే మార్గదర్శకులని అలాంటి గురువులను ప్రభుత్వం మానసిక క్షోభకు గురిచేయడం మంచి పద్దతికాదన్నారు. ఒక దేశం లేదా ఒక జాతి భవితవ్యానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులేనన్నారు. ఆనందోత్సాహాలతో జరుపుకోవాల్సిన ఉపాధ్యాయ దినోత్సవం నేడు రాష్ట్రంలో కళావిహీనంగా మారిందన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల నిరంకుశ వైఖరితో వ్యవహరించడంతో పాటు అరెస్టులు చేసి జైలుకు పంపించి అక్రమకేసులు బనాయించడం, మరో వైపు యాప్ల పేరుతో వేధింపులకు గురిచేయడం సబబు కాదన్నారు. వేధింపులతో పాలిస్తున్న ఈ కబోది ప్రభుత్వానికి ఉపాధ్యాయులు కళ్లు తెరిపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఉద్యోగులు రోడ్లపైకి వచ్చారని ఉద్యోగులు, ఉపాధ్యాయులు చేపట్టిన నిరసనతో ఐనా వైసీపీ ప్రభుత్వం కళ్ళు తెరిచి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల సానుకూల డిమాండ్లకు జనసేన పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలియజేశారు.

**గురువులందరికి పాదాభివందనం**

బతుకుదారి చూపిన వారే గురువులని, సమాజంలో ఉన్నతమైన స్థానానికి చేరుకోవడానికి మార్గదర్శకులుగా గురువులు ఆదర్శనీయులన్నారు. గురువును మించిన దైవం లేదని, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్రని గురువులందరికి పాదాభివందనం చేస్తున్నట్లు తెలియజేశారు.


# స్మశాన వాటికకు స్థలం కేటాయించాలి



**పెనుకొండ, (జనస్వరం) :** నగర పంచాయతీ పరిధిలో వెంకటరెడ్డి పల్లి వాసులకు స్మశాన వాటిక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే శంకర్నారాయణకు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు లోకేష్ వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ ఎవరైన చనిపోతే శవాలను పంట పొలాల్లో ఖననం చేస్తున్నామన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అర్హులైన కొందరి పింఛన్లను తొలగించారని వాటిని పరిశీలించి అర్హులైన వారందరికీ తిరిగి పించను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు పీసీ జగదీష్, అనిల్ కుమార్, రమేష్, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# "జేఎస్పీ గ్లోబల్ టీం"తో ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ జూమ్ కాల్ సమావేశం

**న్యూస్ (జనస్వరం) :** జేఎస్పీ గ్లోబల్ టీం సభ్యులు సురేష్ వరికూటి అధ్యక్షతన వివిధ దేశాల ఎన్ఆర్ఐ జనసైనికులతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ హాజరయ్యారు. షేక్ రియాజ్ మాట్లాడుతూ అన్ని దేశాల జనసైనికులు ఒక సమూహంగా ఏర్పడి ఒక సమావేశం నిర్వహించడం గొప్ప ఆలోచన అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపిస్తున్న సురేష్ వరికూటి, సభ్యులకు అభినందనలు తెలిపారు. ఎన్ఆర్ఐ జనసైనికులు పార్టీ కోసం విరాళాలు, ఎన్నికల సమయంలో ప్రచార రథాలు, ఆపదలో ఉన్న జనసైనికులకు ఆర్థిక సహాయం మొదలయిన కార్యక్రమాలు చేస్తుండటం గర్వకారణం అన్నారు. జనసేన పార్టీ నిర్వహించిన " నా సేన కోసం నా వంతు " కార్యక్రమంలో పాల్గొని తమ సహకారాన్ని అందించిన ప్రతి జనసైనికునికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలను చర్చిస్తూ, జనసేన పార్టీ ద్వారా ఆ సమస్యల మీద జనసేన ఏ విధంగా పోరాటం చేస్తున్నదో తెలియజేశారు. రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ పర్యటన ఉంటుందని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి మరింత బలంగా జనసేన పార్టీ చొచ్చుకుపోయేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు అమ్మఒడి, విద్యాదీవెన పథకం, వివిధ పథకాల గురించి జనసైనికులతో చర్చించి వాటిలోని లోటు




పాట్లను తెలియజేశారు. జనసేన పార్టీ ఒక్కసారి అధికారంలోకి వస్తే కళ్యాణ్ ఊపిరి ఉన్నంత వరకూ ఆయనే సీయంగా ఉంటారన్నారు. అందుకు కారణం లేకపోలేదని అన్నారు. పవన్ కళ్యాణ్‌కి డబ్బు మీద ఆశ లేదని, రాజకీయం అంటే ఆయన ఒక సమాజ సేవలా భావిస్తారన్నారు. దేశ చరిత్రలోనే మొట్ట మొదటసారిగా ఏ రాజకీయ నాయకుడు తమ స్వంత కష్టార్జితాన్ని ప్రజలకు పంచి పెట్టలేదని, కేవలం కళ్యాణ్‌కి ఆ మానవతా దృక్పథం, సమాజం పట్ల ప్రేమ ఏర్పడిందన్నారు. మనకు మీడియా సపోర్టు లేదు.. మనకు ఉన్న బలమైన ఆయుధం సోషల్ మీడియా అని అన్నారు. కావున ప్రతి జనసైనికుడు కూడా సోషల్ మీడియాను ఉపయోగించి పార్టీ అభివృద్ధి కోసం, క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. వివిధ నియోజకవర్గ ఎన్ఆర్ఐ జనసైనికులు తమ సందేహాలను రియాజ్‌ని అడగ్గా వారికి ఓపికతో సమాధానాలు ఇచ్చారు.

# "నా సేన కోసం నా వంతు"లో భాగస్వామ్యం అవ్వాలి

**- రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి గురించి ఆలోచించే పార్టీ జనసేన పార్టీ**

**- పిఠాపురం జనసేనపార్టీ ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి**

**పిఠాపురం, (జనస్వరం) :** పిఠాపురం పట్నంలో స్థానిక 12వ వార్డు నందు పుణ్యమంతుల సూర్య నారయణ మూర్తి ఆధ్వర్యంలో పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జి మాకినీడి శేషుకుమారి పర్యటించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను ప్రజలకు వివరించి నా సేన కోసం నా వంతు కార్యక్రమంలో వారిని కూడా భాగస్వామ్యం చేద్దామని పిఠాపురం పట్టణం 12వ వార్డులో శేషకుమారి మాట్లాడుతూ జనసైనికులు వీర మహిళలతో మీ బాధ్యతగా మీతో తోచిన 10 రూ. నుంచి అమౌంట్ ను పార్టీకి డొనేట్ చేయండని తెలిపారు. అలాగే మీ ఫ్రెండ్స్ అండ్ ఫ్యామిలీ అందరితో కూడా తోచిన అమౌంట్ డొనేట్ చెయ్యమని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధిని ఆకాంక్షించే పార్టీ జనసేన 2014 మార్చి 14వ తేదీన పార్టీ ఆవిర్భవించి నప్పటి నుండి ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ తప్పులపై, రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలపై, మహిళలపై జరుగుతున్న దాడులపై పోరాటం చేస్తున్న పార్టీ జనసేన. జనసేన పార్టీ, నా సేన కోసం.. నా వంతు ఈ 12 వార్డులో మహిళలు జనసైనికులు 40 మంది 15 వేల రూపాయలు అందించడం ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించటం అందులో మేము కూడా భాగస్వాములమవుతూ ఫోన్ పే, గూగుల్ పే లో, 7288040505 పార్టీకి అందరూ అందించడం జరిగిందని తెలిపారు. ఈ మహిళలు కృషి చూస్తుంటే పవన్ కళ్యాణ్ సీఎం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పటం, అయినా 25 కేజీల బియ్యం కాదు 25 సంవత్సరాల భవిష్యత్తు ఇస్తానన్న గొప్ప నాయకుడు, ఆదేవిధంగా జనసేన పార్టీ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేస్తూ వారిని కూడా ఇందులో భాగస్వామ్యం అవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాకినీడి వీర ప్రసాద్, పుణ్యమంతుల సూర్యనారయణ మూర్తి, పబ్బిరెడ్డీ సురేష్, యూత్ నాగ ఆర్యన్, లక్ష్మణ, గౌతు శివ, ప్రశాంత్, మేళం రామకృష్ణ, పబ్బీరెడ్డి దుర్గా ప్రసాద్, అశోక్, కసిరెడ్డి నాగేశ్వరావు, బంటుపల్లి ప్రసాద్, నామా సాయిబాబు, జనసైనికులు, నాయకులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గురువులందరికి పాదాభివందనాలు

**జనసేన నాయకులు ఆదాడ మోహనరావు**



**విజయనగరం, (జనస్వరం) :** ఉపాధ్యాయుల దినోత్సవం భారతరత్న, మాజీ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు అదాడ మోహనరావు కనపాక ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సర్వేపల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతరత్న, మాజీ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ యావత్భారత దేశానికే గురువని, దేశానికి చేసిన సేవలు ఎనలేనివని, ఇటువంటి మహనీయున్ని ప్రతీ ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని, అజ్ఞానం అనే చీకటి నుండి జ్ఞానం అనే వెలుగులోకి నడిపించే గురువులందరికి జనసేన పార్టీ తరుపున పాదాభివందనాలని అన్నారు. ఇటువంటి గురువులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇవ్వాల్సిన, ఇస్తానన్న బకాయులు ఇవ్వాలని, ఇదే గురువులకు మద్యం షాపులవద్ద, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో హాస్పిటల్లో ఉంచడం వంటి నీచమైన సంస్కృతి మానుకోవాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు), జనసేన పార్టీ సీనియర్ నాయకులు పిడుగు సతీష్, నాయకులు కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, ముదిలి శ్రీనివాసరావు, అల్లాబోయిన శివ గణేష్ యాదవ్, యాతపేట రవి, రాజు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో 32వ రోజు KNOW MY CONSTITUENCY



**శ్రీకాళహస్తి, (జనస్వరం) :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార దిశగా పార్టీ బలోపేతం దిశగా నియోజకవర్గ ఇంఛార్జ్ వినుత కోటా ప్రారంభించిన KNOW MY CONSTITUENCY కార్యక్రమంలో భాగంగా తొట్టంబేడు మండలం, తాటిపర్తి హరిజనవాడలో పర్యటించి ఇంటిటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఇటీవల తిరుపతిలో పవన్ కళ్యాణ్ నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో తాటిపర్తి పంచాయతీలోని రైతులు తీసుకొచ్చిన సమస్యను పరిశీలించడం జరిగింది. 2017లో అప్పుడున్న ప్రభుత్వం రైతుల భూములు 250 ఎకరాలు కజేరియా కంపెనీకి కట్టబెట్టి ఇప్పటి వరకు దాదాపు 190 రైతు కుటుంబాలకు వారి భూమికి పరిహారం ఇవ్వలేదు. ఇప్పుడున్న ప్రభుత్వంలో వారు వచ్చిన వెంటనే పరిహారం అందిస్తామని, గెలిచాక రైతుల భూములకు ఇంత వరకు ఒక్క రూపాయి కూడా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయం చేసుకునే పంట పొలాలు లాక్కొని జీవనాధారం లేకుండా చేసి పొట్ట గొట్టారని రైతులు భాధని వ్యక్తం చేశారు. కజేరియా కంపెనీలో స్థానికంగా ఉన్న యువతకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఇపుడు ఇతర రాష్ట్రాల వారికి పెర్మనెంట్ ఉద్యోగాలు ఇస్తూ స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించలేదని తెలిపారు. తప్పకుండా జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ రైతులకు అండగా ముందుండి వారి భూములకు రావాల్సిన పరిహారం అందేలా అన్ని రకాలుగా పోరాటం చేస్తామని వినుత పార్టీ తరఫున ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నాయకులు గణేష్, రవికుమార్ రెడ్డి, సురేష్, గిరీష్, జనసైనికులు బాలు, వెంకటేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ముసునూరు, (జనస్వరం) :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తరపున జనసేన నాయకులు పాశం నాగబాబు ఆధ్వర్యంలో ముసునూరు మండలంలోని రమణక్కపేట జడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు శారదాని సన్మానించడం జరిగింది. అలాగే ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచిపెట్టడం జరిగింది. నూజివీడు నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు పాశం నాగబాబు, చేకూరి సాయి, నరేంద్ర, త్రినాథ్, రాజబోయిన సుబ్బు, శివ జనసైనికులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వానికి గుణపాఠం చెబుదాం

## జనసేన నాయకులు పెడాడ రామ్మోహన్ రావు



**ఆమదాలవలస, (జనస్వరం) :** ఉపాధ్యాయులపై జరుగుతున్న అన్యాయంపై ఆమదాలవలస నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ పెడాడ రామ్మోహన్ రావు స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఉపాధ్యాయులకు చదువు చెప్పనీయకుండా వేధింపులకు గురిచేస్తూ వాళ్లకి నానా రకంగా చిత్ర హింసలు పెడుతున్నారని వాపోయారు. IMMS APP పేరుతో లేట్రిన్ రూములు, బాత్ రూములు ఫోటోలు తీయించడం, మధ్యాహ్న భోజనాలు ప్లేట్లు ఫోటోలు తీయించడం, Face Recognization అంటూ ఉదయం సాయంత్రం App లతో సమయం వృధా చేయించడం, Byjus App అనే ప్రైవేట్ కంపెనీ ప్రోత్సహించి ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని చులకన చేయడం నాడు - నేడు పేరుతో పైపై మెరుగులు తప్ప చేసింది ఏమీ లేదు కదా, టీచర్స్ ని ఇంకా పనివాళ్ళుగా కాంట్రాక్టర్లుగా మార్చడం, అన్ని సబ్జెక్టుల పుస్తకాలను పూర్తిగా ఇవ్వలేక భోధన్ని గందరగోళం చేయడం ఇలాంటి చిత్రహింసలు పెడుతూ ఉపాధ్యాయులను అభద్రతాభావంలోకి నెట్టేస్తున్న ప్రస్తుత పాలకుల అరాచకాలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులంతా గుణపాఠం చెప్పాలని జనసేనపార్టీ మీకు అండదండగా ఉంటుందని తెలియజేశారు.

# వరద బాధితులకు ఇళ్లు నిర్మించాలి



**రాజంపేట (జనస్వరం) :** రాజంపేట నియోజకవర్గంలో గత ఏడాది వచ్చిన వరదలకు మందపల్లి, పులపత్తూరు గ్రామాల్లో ఉన్న ఇండ్లు పూర్తిగా తుడుచుకుపెట్టుకుపోయాయి. వరదలు వచ్చి ఏడాది అవుతున్న వాళ్ళకి ప్రభుత్వం ఇళ్ళు కట్టించలేదని జనసేన నాయకులు వాపోయారు. మందపల్లి, పులపత్తూరు గ్రామాల పేద, దిగువ మధ్య తరగతి ప్రజలు ఉండటానికి ఇండ్లు లేక గూడారాలు వేసుకొని బతుకుతున్నారన్నారు. గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వరదలు వచ్చిన సమయంలో ప్రభుత్వం పక్కా ఇళ్ళు నిర్మిస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు వచ్చినా, ఎపుడో ఒకసారి వచ్చే వరదలను ఎదుర్కొలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. వరద బాధితులను ఆదుకునే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ప్రభుత్వం వెంటనే పక్కా గృహాలు మంజూరు చేయకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమస్యను తీర్చే వరకూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే విధంగా ప్రజాస్వామ్యబద్ధంగా తీవ్ర నిరసనలు చేస్తామని తెలియజేశారు. కలెక్టర్‌కి వినతిపత్రం అందించి, సమస్యను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అతిగారి దినేష్, రామ శ్రీనివాస్, హరి రాయల్, నరహరి, శ్రీనివాస్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన జనసైనికుడికి పరామర్శ



**అనకాపల్లి, (జనస్వరం) :** ఉమ్మడి విశాఖ పట్నం జిల్లాలోని అనకాపల్లి నియోజ కవర్గం కశింకోట మండలం జమాదులపాలెం గ్రామంలోని ప్రమాదవశాత్తు గాయపడిన జనసైనికుడిని అనకాపల్లి జనసేన పార్టీ పరుచూరి భాస్కరరావు ఆదేశాల మేరకు బాధితుడిని కలిసి పరామర్శించి ప్రమాదం జరిగిన తీరు, ప్రస్తుత స్థితి గురించి ఆరా తీయడం జరిగినది. ప్రస్తుత పరిస్థితి ఆశాజనకంగా లేనట్టుగా నడుము కింద భాగం మొత్తం అచలన స్థితిలో ఉన్నట్లు కుమార్తె వివరించింది. జనసైనికుల ఔదార్యం చూసి కన్నీళ్లు పెట్టుకున్న క్రియాశీలక సభ్యుడు అట్టా నూకరాముకి ధైర్యం చెబుతూ అన్ని విధాలా పార్టీ, జనసైనికులు అండగా ఉంటామని భరోసా ఇచ్చి ప్రస్తుత ఖర్చుల నిమిత్తం వెయ్యి రూపాయలు ఇచ్చి, మరింత ఆర్థికంగా సహాయపడేందుకు కమిటీ సభ్యులందరితో మాట్లాడి త్వరలోనే కలుస్తామని హామీ ఇచ్చి, ఏ ఇబ్బందిగా అనిపించినా వెంటనే సమాచారం అందించిన వెంటనే స్పందిస్తామని తెలిపి ధైర్యంగా ఉండాలని కోరారు. అనకాపల్లి జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యులు గూడెపు మణికంఠతో పాటుగా జనసైనికులు గెంజి హేమంత్, గొన్న శివ అప్పారావు (చంటి), పడాల యస్వంత్, బొద్దపు శివ, గ్రామ జనసేన పార్టీ కమిటీ ఉపాధ్యక్షులు గూడుపు చిన్నారావు, అధ్యక్షులు కరణం శివకుమార్, ప్రధాన కార్యదర్శి శనివాడ లక్ష్మి (వీరమహిళ) తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో నరవ మన్నెపాలెం ఎస్టీ కాలనీ వాసులు

**పెందుర్తి, (జనస్వరం) :** పెందుర్తి నియోజకవర్గం 88 వార్డ్, నరవ గ్రామంలో ఎన్నో దశాబ్దాల నుంచి నివసిస్తున్న సుమారు 50 కుటుంబాల ఎస్టీ మన్నె దొరలతో తీవ్ర ఇబ్బంది గురవుతున్నారని జనసేన పార్టీ తరపున, కాలనీ ప్రజలతో వెళ్లి సచివాలయం సిబ్బందికి సమస్యల వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు గళ్ళ శ్రీనివాస మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఎస్టీ మన్ని దొరలును చిన్నచూపు చూస్తుందని, వీరు చాలా దశాబ్దాల నుండి ఇక్కడ ఎస్టీ సర్టిఫికెట్స్ తో జీవనం సాగిస్తున్నారని కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్టీ సర్టిఫికెట్ రెన్యువల్ చెయడానికి చాలా ఇబ్బంది గురిచేస్తుందని తప్పకుండా వీరందరికీ జనసేన పార్టీ తరపున అండగా నిలబడతామని తెలిపారు. అలాగే వచ్చిన జనార్ధన శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ కాలనీ ప్రజలు ఎస్టీ సర్టిఫికెట్స్ రెన్యువల్ చేయడానికి పలుమార్లు అప్లై



చేసిన అధికారులు రిజెక్ట్ చేస్తున్నారని వాపోయారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు నిమ్మకు నిరత్తినట్లుగా వ్యవరిస్తున్నారని మండిపడ్డారు. ఈ యొక్క కాలనీకి రాకపోకలు సాగించడానికి కనీసం వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయకుండా ఈ ప్రభుత్వం ఎస్టీ మన్ని దోరలును చిన్నచూపు చూస్తున్నారని తెలిపారు. ఇలా చూసుకుంటూ పోతే సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ఇక్కడ ఉన్న ప్రజలు వింత వింత రోగాలతో ఇబ్బంది గురవుతున్నారని, లోవోల్టేజ్ వల్ల ఇంట్లో ఉన్న గృహక పరికరాలు పాడైపోతున్నాయని, వీరికి ఎప్పటినుంచో స్మశాన వాటిక లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విధంగా ప్రజలు సమస్యల వలయంతో బతుకుతున్న స్థానిక ఎమ్మెల్యే అదీప్రాజు, గాని స్థానిక కార్పొరేటర్ మల్లు ముత్యాల నాయుడు గాని నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. దయచేసి ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ఈ కాలనీ ప్రజలకు సమస్యల నుంచి విముక్తి కలిగించేలాగా పనులు చేయాలని లేని యెడల జనసేన పార్టీ తరపున రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తెచ్చేలాగా నిరసన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని దయచేసి అంతవరకు రానివ్వకుండా ప్రభుత్వం ఈ సమస్యలను తీర్చాలని రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు నాయుడు, గవర శ్రీను, అప్పలరాజు, స్థానిక ప్రజలు రాజు, అర్జున్ తదితర యువకులు పాల్గొన్నారు.

# టీచర్లపై కక్ష కట్టిన జగన్ ప్రభుత్వం

**- పవనన్న ప్రజాబాటలో జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి**

**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట 112వ రోజున 13వ డివిజన్ బాలాజీనగర్, చెప్పుల ఫ్యాక్టరీ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగి ప్రజా సమస్యల అధ్యయనం చేసిన కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమవంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఆనందంగా గురుపూజోత్సవాల్లో పాల్గొనాల్సిన ఉపాధ్యాయులు వైసీపీ ప్రభుత్వంలో ఆనందంగా లేరని విమర్శించారు. ప్రభుత్వోద్యోగులకు పీఆర్సీ మోసం చేసిన సీఎం జగన్ పై జరిగిన ఛలో విజయవాడ కార్యక్రమం ఆనాడు అత్యంత విజయవంతం కావడం వెనుక ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల ఆవేదన ఉందని, కానీ వైసీపీ ప్రభుత్వం ఆ ఆవేదనను అర్థం చేసుకోకుండా వారిపై కక్ష కట్టిందని ఆరోపించారు.



ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలు బాగా చెప్పాలని ఆశిస్తారని, పనితీరుని బోధన ఆధారంగా కొలుస్తారని, కానీ నేడు వైసీపీ ప్రభుత్వం బోధన తప్పించి ఉపాధ్యాయుల చేత అనేక పనులు చేయిస్తూ, ఆఖరికి మద్యం దుకాణాల దగ్గర కాపలాగా నిలబెడుతూ అవమానించిందని అన్నారు. ఈ బోధనేతర పనులను కొలిచేందుకు మొబైల్ యాప్‌లను రూపొందించి ఉపాధ్యాయులను ప్రభుత్వం వేధిస్తోందని విమర్శించారు. టీచర్లకు ఈ కష్టాలు ఎన్నో రోజులు ఉండవని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా అందరి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కానున్నారని, పవనన్న ప్రభుత్వంలో ఫిన్ ల్యాండ్ తరహా విద్యావిధానం తీసుకొస్తామని, ఆ విధానంతో రాష్ట్రంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తిగా ఉపాధ్యాయ వృత్తి ఉంటుందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బాటలో సామాజిక సేవ

**- కంటకాపల్లిలో రక్తదాన శిబిరం**

**- ఉత్సాహంగా పాల్గొన్న జనసైనికులు**

**కంటకాపల్లి, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బాటలో సామాజిక సేవలో జనసైనికులమంతా నిమగ్నమవుతున్నామని జనసేన నాయకులు తూరిబిల్లి విజయ్ కుమార్ పేర్కొన్నారు. జనసైనికుల ఆధ్వర్యంలో కొత్తవలస మండలం కంటకాపల్లి గ్రామంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామ యువత, జనసైనికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంటీఅర్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది దాతల నుంచి రక్తం స్వీకరించారు. మొత్తం 45 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు తూరిబిల్లి విజయ్



కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాల్లో భాగంగా ఈ శిబిరం ఏర్పాటు చేసినట్టు వివరించారు. గ్రామ యువత సహకారంతో ప్రతి ఏడాదీ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మెరుగైన సమాజం కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషికి మావంతు తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకుకు మదీనా రమేష్, మాడుగుల పైడిరాజు, సేనాపతి సునీల్, గణేష్, జె. భాస్కరరావు, ఎం.రాజేష్, టి.దుర్గాప్రసాద్, వెంకటేష్, లోకేష్, జనసైనికులు, గ్రామ యువత పాల్గొన్నారు.

# "ప్రజల పక్షాన జనసేన" మ్యాగజైన్ ను ఆవిష్కరణ

**తిరుపతి (జనస్వరం) :** జనస్వరం న్యూస్ టీం జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా రూపొందించిన మ్యాగజైన్ ను చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ జనస్వరం టీం వారు రూపొందించిన మ్యాగజైన్ చాలా బాగుందని ప్రశంసించారు. జనసేన పార్టీ చేస్తున్న విస్తృత కార్యక్రమాలను, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను సామాన్యులకు అర్థం అయ్యేలా చక్కగా వివరించారు. ఈ పుస్తకం చదివినట్లయితే ప్రభుత్వ అసమర్థ పాలన మరియు సామాన్యులకు జనసేన పార్టీ చేస్తున్న కృషిని చక్కగా వివరించారు. రెండు సంవత్సరాలుగా క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీ చేస్తున్న పోరాటాలను, కార్యక్రమాలను వెబ్ మీడియా ద్వారా బాహ్య ప్రపంచానికి తెలియజేస్తున్నారు. వీక్లీ పేపర్ కూడా ప్రజలలో ప్రజాదారణ పొందుతున్న విషయం తెలిసిందే. జనస్వరం న్యూస్ మరింత ఎత్తుకు ఎదుగుతూ పార్టీ అభివృద్ధి కోసం శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి కీర్తన, జనసేన నాయకులు పగడాల మురళి, బాటసారి పాల్గొన్నారు.



# నా సేన కోసం - నా వంతుగా విరాళాలు అందించాలి

**పిలుపునిచ్చిన ఎమ్మిగనూరు నాయకులు**

**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** దేశంలో ఏ రాజకీయ పార్టీ మనుగడ అయిన విరాళాల మీదనే ఆధారపడి వుంటుందని ఒక్క జనసేన పార్టీ నిర్వహణ భారం మొత్తం అధినేత పైనే ఆధారపడి వుందనే విషయాన్ని జనసేన కార్యకర్తలు గ్రహించి నా సేన కోసం నా వంతు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని జనసేనపార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ అదేశాలమేరకు మండల కేంద్రమైన గోనెగండ్లలో మంగళవారం రోజు జనసేన పార్టీ నాయకులు గానిగ బాషా, ఖాసీం సాహెబ్, మాలిక్, ఆధ్వర్యంలో అభిమానులు కార్యకర్తలకు నా సేన కోసం నా వంతు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాలిక్ మాట్లాడుతూ అభిమానమే ధనంగా భావించి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం జనాన్ని మంచి లక్ష్యంవైపు ప్రయాణించేలా కృషిచేస్తున్న గొప్ప నాయకుని అడుగు జాడల్లో నడిచే ప్రతి జనసేన కార్యకర్త పార్టీకి అండగా నిలబడి బాధ్యతగా స్వచ్ఛందంగా విరాళాలు అందించే కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు. స్కీముల పేరుతో స్కాములు చేసే రాజకీయ నాయకులకు కనువిప్పు కలిగేలా కష్టపడి సంపాదించిన డబ్బుకు నిజాయితీగా ట్యాక్స్ చెల్లించే మచ్చలేని నాయకునికి మద్దతుగా నిలబడి, క్రౌడ్ ఫండింగ్ విధానాన్ని అభిమానులు కార్యకర్తలు బలంగా ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేసి పార్టీకి విరాళాలు అందించేలా కృషిచేయాలని అన్నారు.

నా సేన కోసం నా వంతు కార్యక్రమం ద్వారా జనసేన పార్టీకి గూగుల్ పే, ఫోన్ పే, పేటియం,ఏదైనా ఉపయోగించి 728 8040505 చరవాణికి కనీసం 10 రూ. అయిన విరాళం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు మాబాష, మధు, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సమావేశంలో అధికారులను నిలదీసిన వైస్ ఎంపీపీ ఆనందరాజు



**రాజోలు, (జనస్వరం) :** మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పలు ప్రశ్నలను సంధించిన రాజోలు మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఇంటిపల్లి ఆనందరాజు. పలు అంశాలపై ఈ సమావేశంలో మొదటిగా విద్యాశాఖపై జాతీయ రహదారి పక్కనున్న స్కూల్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని అన్నారు. అధికారుల మధ్య సమన్వయ లోపంతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రశ్నించడం జరిగింది. అదేవిధంగా MPDOకి ఇటీవల ONGCకి పర్యావరణ చర్యలపై 22 కోట్లు చెల్లించాలని ఎన్జీటీ ఆదేశాలు ఇచ్చిందని వీటిలో కొంత సొమ్ము రాజోలు ఏరియా హాస్పిటల్ నందు డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు కేటాయించాలని మండల పరిషత్ లో తీర్మానం చేసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని %వీూణూ%ని కోరడం జరిగింది. అంతేకాకుండా రవాణా శాఖపై మాట్లాడుతూ రాజోలు బస్టాండ్ నుండి సాయంత్రం ఐదు గంటలకు పాలకొల్లు, రైల్వే స్టేషన్ బయలుదేరి ఆర్టీసీ బస్సు రైల్వే స్టేషన్ వెళ్లే ప్రజలకు సరిపోవడం లేదని మరొక బస్సు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. రహదారులు మరియు భవనాల శాఖపై కూడా మాట్లాడుతూ పలు గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని కనీసం రోడ్లు మరమ్మతులు అయిన చేపట్టాలని కోరడం జరిగింది. అలాగే చింతలపల్లి గ్రామం పోతుమట్ల ఆంజనేయస్వామి గుడి దగ్గర నుండి రుద్రవారి మెరక వినాయకుడు దగ్గర వరకు ఆర్ఎంబి రోడ్డు వెయ్యాలని కోరడం జరిగింది. అలాగే ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గురించి కూడా మాట్లాడుతూ చింతలపల్లి గ్రామంలో కాలవల శుభ్రత చేయాలని కోరడం జరిగింది. మండల అధ్యక్షులు వారికి కూడా పలు అంశాలు తెలుపుతూ నా పరిధిలో MPP school పిప్పళ్ళ వారి మెరక నా స్కూలుకి పిల్లలకు రక్షణగా ప్రహరీ గోడ నిర్మించాలని తీర్మానంలో ఏర్పాటు చేయాలని ఆనంద రాజు కోరడం జరిగింది. అదే విధంగా పోలీస్ శాఖ వారికి కూడా పలు అంశాలు విన్నవించారు. నెంబర్ బోర్డు లేని మోటార్ సైకిల్ సీజ్ చేయాలని మరియు వేగ నియంత్రణ జరక్కుండా చూడాలని పోలీస్ శాఖ వారికి తెలపడం జరిగింది. దేవాదాయ, ధర్మదాయ శాఖ వారికి తెలుపుతూ చింతలపల్లి గ్రామంలో పూర్వం నిర్మించబడిన శివాలయం కోసంపై అధికారులకు తెలియపరిచి మళ్లీ కొత్తగా నిర్మించాలని కోరారు.

## భ్రష్టుపట్టిన వ్యవస్థను కూకటివేళ్ళతో సహా పెకిలించే శక్తి పవన్ కళ్యాణ్ : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట 114వ రోజున 13వ డివిజన్ బాలాజీనగర్, గ్యాస్ గోడౌన్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగి ప్రజాసమస్యల అధ్యయనం చేసిన కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమవంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ భ్రష్టుపట్టిన వ్యవస్థను కూకటివేళ్లతో సహా పెకిలించే శక్తి పవన్ కళ్యాణ్ అని తెలిపారు. రాష్ట్రంలో జనసేనపార్టీ చిన్న అలజడిలా మొదలై, విప్లవంగా మారుతూ, మొదట సాటివారిని తరువాత సమూహాలను ఆపై సమాజాన్ని ప్రభావితం చేసే బడబాగ్నిలా మారుతోందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పవన్ కళ్యాణ్ లోతైన ఆలోచన శబ్దబేరీలకు చెదరదని, గందరగోళాలకు బెదరదని, తర్కానికి అందదని, కంటికి కనిపించదని అన్నారు. 2024లో అడ్డుగా ఎన్ని అడ్డంకులు ఉన్నా వాటిని భళ్ళున పగులగొట్టుకుని పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు ఒక చట్టం, జనసేనకు మరొక చట్టమా?

**- బాలాజీ నాయుడు వెళితే న్యాయం - మేము అడిగితె అది అక్రమమా?**
**- బాలాజీ నాయుడు విద్యార్థులను పరామర్శిస్తే అది ఆదరణ**
**- మేము పరిశీలిస్తే అది దిక్కారమా?**
**- వైసీపీ నాయకుడు బాలాజీ నాయుడుపై కేసు నమోదు చేయాలి**
**- జిల్లా విద్యాశాఖాదికి లేఖ రాసిన జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ**



**కార్వేటినగరం, (జనస్వరం) :** కార్వేటి నగరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఈ నెల 2 వ తేది వైసీపీ నాయకుడు బాలాజీ నాయుడు తనిఖీ చేయడాన్ని జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ తీవ్రంగా ఖం డించారు. ఎన్నికైన ప్రజా ప్రతినిధులే తనిఖీ చేయాలనీ చెప్పిన విద్యా శాఖాది కారులు బాలాజీ నాయుడు విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. వైసీపీ బాలాజీ నాయుడుకి ఒక చట్టం, జనసేనకు మరొక చట్టమా అని ధ్వజమెత్తారు. లేక చట్టం మీ చుట్టమా అని తీవ్ర స్థాయిలో మం డిపడ్డారు. బాలాజీ నాయుడు వెళితే న్యాయం, మేము అడిగితె అది అక్ర మమా? అని దుయ్యబట్టారు. బాలాజీ నాయుడు విద్యార్థులను పరామర్శిస్తే అది ఆదరణ, మేము పరిశీలిస్తే అది దిక్కారమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకుడు బాలాజీ నాయుడుపై కేసు నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖాదికి పిర్యాదు చేస్తున్నాని ఈ సందర్బంగా తెలిపారు.

## బాలాజీ నాయుడుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
### జనసేన మండల అధ్యక్షులు శోభన్ బాబు



**కార్వేటినగరం, (జనస్వరం) :** కార్వేటి నగరం మండల కేంద్రంలో ఉన్న RKSR ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 2వ తేదీ మధ్యాహ భోజనాన్ని వైసీపీ నాయకుడు బాలాజీ నాయుడు తనిఖీ చేయడాన్ని జనసేన మండల అధ్యక్షులు శోభన్ బాబు తప్పు పట్టారు. అయన మీద తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. నాణ్యమైన భోజనం పెట్టాలని అడిగినందుకు కేసు నమోదు చేసిన అధికారులు, అదే నిబంధనలు బాలాజీ నాయుడుకి వర్తించే విధంగా చేయలేరా అని ప్రశ్నించారు. ఏ అధికారంతో పాఠశాలను తనిఖీ చేస్తాడో విద్యాశాఖ అధికారులు సమాధానం చెప్పాలి నిలదీశారు. ప్రభుత్వ నిబంధలకు విరుద్ధంగా ఒక రాజకీయ నాయకుడు ఎలా వెళతాడు? అతనికి ఉన్న విశేష అధికారాలు ఏమిటి? మీరేమైనా అతనికి చట్టపరమైన అనుమతి ఏమైనా ఇచ్చారా? ఎవరి అనుమతి తీసుకొని బాలాజీ నాయుడు ఆ ఉన్నత పాఠశాలకు తనిఖీకి వెళతాడు? గతంలో అనేక మార్లు రాజకీయ నాయకులు పాఠశాలలోకి వెళ్ళడానికి అనుమతి లేదని జిల్లా విద్యాశాఖాధికారి చెప్పారని, అయినా బాలాజీ నాయుడు ఈ నిబంధనలను బేఖాతరు చేసి, చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులకు ఒక చట్టం, ప్రతిపక్ష నాయకులకు మరొక చట్టం ఏదైనా ఉందా అని అధికారులను అడిగారు. వైసీపీ నాయకుడు బాలాజీ నాయుడు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానులే అనే విషయం నిరూపితమవ్వాలని డిమాండ్ చేశారు.

## గాయపడిన జనసైనికుడికి పరామర్శ



**ఎస్.రాయవరం, (జనస్వరం) :** ఎస్. రాయవరం మండలం భీమవరం గ్రామానికి చెందిన జన సైనికుడు ప్రసాద్ ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడ్డాడు. స్థానిక నాయకులు ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న జనసేనపార్టీ రాష్ట్ర నాయకులు గెడ్డం బుజ్జి జనసైనికుని పరామర్శించారు. ప్రసాద్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనకి అండగా ఉంటానని గెడ్డం బుజ్జి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో శంకర్, రామకృష్ణ, నల్లల రత్నజీ, నల్లల రాజు, సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నా సేన కోసం - నా వంతు విజయవంతం చేయాలి

**మదనపల్లి, (జనస్వరం) :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నా సేనకోసం నా వంతు అనే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని అనిత తెలిపారు. తాము పార్టీకి తమకు తోచినంత సహాయాన్ని అందించి ఈ యొక్క విషయాన్ని తమ బంధువులకి చుట్టుపక్కల వాళ్ళకి స్నేహితులకు తెలియజేసి మరింత మందిని పార్టీకి అనుసంధానం చేయాల్సిందిగా కోరారు. అదేవిధంగా ప్రతి మండలంలోనూ పంచాయతీల వారీగా మండల కమిటీ సభ్యులకు ఏ విధంగా ఈ యొక్క నాసేనకు నా వంతు అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకో వెళ్లాలి అనే అంశాల మీద చర్చించడం జరిగింది. అదేవిధంగా క్రియా మెంబర్షిప్ చేసుకున్న అందరు దయచేసి అస్త్ర యాప్ ఇన్స్టాల్ చేసుకోండి. తద్వారా పార్టీ తరఫున జరిగే ప్రతి ఒక్క కార్యక్రమం ఈ యొక్క యాప్ ద్వారా తెలుసుకోవచ్చు యాప్ ని ఎలా డౌన్లోడ్ చేసుకోవాలి ఎలా ఉపయోగించాలి అనే అంశాల మీద చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, మదనపల్లి జనసేన సీనియర్ నాయకులు హరి, ముని, ప్రసాద్ పాల్గొన్నారు.



## “నా సేన కోసం నా వంతు”లో భాగస్వామ్యం అవ్వాలి
### పిఠాపురం ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి



**పిఠాపురం, (జనస్వరం) :** కాకినాడ జిల్లాపిఠాపురం పట్నంలో స్థానిక రామటాకీస్ రోడ్డు 4వ వార్డు నందు పుణ్యమంతుల సూర్యనారయణ మూర్తి, మేళం బాబీ ఆధ్వర్యంలో పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జి మాకినీడి శేషుకుమారి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను, కౌలు రైతులకు అందిస్తున్న సాయం కోసం, ప్రజలకు వివరించి నా సేన కోసం నా వంతు కార్యక్రమంలో వారిని కూడా భాగస్వామ్యం చేద్దామని పిఠాపురం పట్టణం 4వ వార్డులో ఇంచార్జి శేషుకుమారి పిలుపునిచ్చారు. జనసైనికులు వీర మహిళలతో మీ బాధ్యతగా మీతో తోచిన 10 రూ. నుంచి అమౌంట్ ను పార్టీకి డొనేట్ చేయండని అలాగే మీ ఫ్రెండ్స్ అండ్ ఫ్యామిలీ అందరితో కూడా తోచిన అమౌంట్ డొనేట్ చెయ్యమని పిలుపునిచ్చారు. ఈసారి పవన్ కళ్యాణ్ సీఎం చేస్తే రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పుణ్యమంతుల సూర్యనారయణ మూర్తి, మేళం రామకృష్ణ, మాజీ కౌన్సిలర్లు వేణు నారాయణరావు, కర్రీ కాశీ విశ్వనాథ్, పబ్బీరెడ్డి దుర్గా ప్రసాద్, బుర్రా సూర్యప్రకాష్, బంటుపల్లి ప్రసాద్, గొల్లపల్లి గంగ, నామా శ్రీకాంత్, కొనమాచలి దుర్గాప్రసాద్, నామా సాయిబాబు, జనసైనికులు, నాయకులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంబరీష్ కుటుంబానికి అండగా ఉంటాం
### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి



**ధర్మవరం, (జనస్వరం) :** ధర్మవరం పట్టణానికి చెందిన జనసేనపార్టీ చేనేత వికాస విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జింక అంబరీష్ ప్రమాదవశాత్తు మంగళ వారం బత్తలపల్లి మండలం సంగమేశ్వరం దగ్గర ఉన్న చిత్రావతి నదిలో పడి మరణించడం జరిగింది. జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు సూదన రెడ్డి బుధవారం జింక అంబరీష్ మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ వైద్య శాల మార్చురీ గది నుంచి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ గా వారి ఇంటి దగ్గరకు చేర్చారు. అనంతరం చిలకం మధుసూదన రెడ్డి దంపతులు జింక అంబరీష్ మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం చెప్పి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జింక అంబరీష్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. అంబరీష్ కుటుంబ సభ్యులకు జనసేనపార్టీ తరఫున అండగా ఉండి అన్ని రకాలుగా వారిని ఆదుకుంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు అంబరీష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో క్రౌడ్ ఫండింగ్ రాజ్యమేలాలి

- జన భాగస్వామ్యం పెరిగితేనే జవసత్వాలు
- అదే రాజకీయ అవినీతికి విరుగుడు
- ప్రక్షాళనకూ ఇదే నాంది
- జనసేన నాయకులు యుగంధర్ పొన్న

**వెదురుకుప్పం, (జనస్వరం) :** వెదురుకుప్పం మండలం, మారేపల్లి గ్రామంలో జనసేన ఇంచార్జి డాక్టర్ యుగంధర్ పొన్న పర్యటించారు. ఒక సిద్దాంతం కోసం భావజాలాన్ని నమ్మి ఒక సమూహం మొత్తం ముందుకు వెళ్తే అది పెను మార్పునకు నాంది పలుకుతుందని జనసేన ఇంచార్జి డాక్టర్ యుగంధర్ పొన్న తెలిపారు. రాజకీయాల్లో ఇలాంటి గొప్ప లక్ష్యం సాధించడం కోసం ముందుకు వెళ్లే క్రమంలో క్రౌడ్ ఫండింగ్ అనేది అందరినీ కలిపి ఉంచే ఒక ఆర్థిక మంత్రం అని అన్నారు. క్రౌడ్ ఫండింగ్ ద్వారా పార్టీలో బలమైన భావజాలాన్ని, బాధ్యతనూ ప్రతి ఒక్కరూ పంచుకునే అవకాశం ఉంటుందని, పార్టీకి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తూ, జవసత్వాలను అందిస్తూ, సుదీర్ఘ ప్రయాణంలో తోడున్నామని చాటి చెప్పే ప్రక్రియ క్రౌడ్ ఫండింగ్ అని తెలియజేసారు. రాజకీయ పార్టీలో క్రౌడ్ ఫండింగ్ అంటే కేవలం కార్యకర్తలు, పార్టీకి సంబంధించిన వ్యక్తుల నుంచి విరాళాలను తీసుకోవడం కాదని, కార్పొరేట్ కంపెనీలు, సంస్థలు, పారిశ్రామికవేత్తలు, సామాజిక వర్గ పెద్దల నుంచి భారీ ఎత్తున విరాళాలు సేకరించడం అసలే కాదని, ఒక పార్టీ నమ్మిన సిద్ధాంతాన్ని తమ ఉమ్మడి సిద్ధాంతంగా సాధారణ ప్రజలు భావించి, ఆ పార్టీ మనుగడ కోసం వారు కూడా భాగస్వాములు కావడమే క్రౌడ్ ఫండింగ్ అని ఉద్ఘాటించారు. క్రౌడ్ ఫండింగ్ వల్ల రాజకీయ పార్టీ నిర్వహణ భారం తగ్గుతుందని, కచ్చితంగా సుదీర్ఘ ప్రయాణం కోసం వచ్చిన పార్టీకి ఇది ఎంతగానో ఉపయోగకరమని, ఒక సమూహం తాలూకా వ్యక్తిగత సొమ్ము పోగు చేయడం సులువైన పనని, దీంతో పాటు ఒక్కరి పైనే పడే ప్రత్యేకమైన ఆర్థిక భారం కూడా తగ్గుతుందని, ఇది పార్టీలో క్రమశిక్షణకు కూడా ఉపయోగపడుతుందని తెలియజేసారు. ఒక రాజకీయ పార్టీకి వచ్చే క్రౌడ్ ఫండింగ్ వల్ల ఆ పార్టీ బలం, భావజాలం ఎంతగా ప్రజల్లో ఉన్నాయో అర్థం అవుతుందని, ఖర్చు చేసే ప్రతి రూపాయికి పారదర్శకమైన లెక్కలు చూపించడం వల్ల మరింత బలం చేకూరుతుందని తెలిపారు. మనకోసం పనిచేసే నాయకుడికి క్రౌడ్ ఫండింగ్ ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుందని, అధికారంలోకి వచ్చినప్పుడు సిద్ధాంతాన్ని బలంగా ఆచరణలో పెట్టడానికి కూడా క్రౌడ్



ఫండింగ్ అనేది చాలా అవసరమని తెలిపారు. జన విరాళాలు కచ్చితంగా అందర్నీ ఐక్యమత్యంగా ఉంచేవని, ఎవరి పరిధిలో వారు పార్టీ నిర్వహణ కోసం ఇచ్చే విరాళాలు ఒక రకమైన భావోద్వేగంతో ముడిపడి ఉంటాయని, కొత్త వ్యక్తులు సైతం పార్టీకి అసోసియేట్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. కనీసం 10 రూపాయలు దగ్గర నుంచి విరాళాలు ఇచ్చే వెసులుబాటు కల్పించడం ద్వారా పేదలు, దిగువ మధ్యతరగతి వారు సైతం పార్టీకి ఆనందంతో తమకు తోచిన సహాయం చేస్తారని, దీని వల్ల పార్టీ మరింత ప్రజా బాహుళ్యంలోకి వెళ్తుందని తెలిపారు. క్రౌడ్ ఫండింగ్ విధానం వల్ల పార్టీని పూర్తిస్థాయిలో భుజాన వేసుకొని ముందుకు నడిపిస్తున్న వారికి ఆర్థిక భారం నుంచి కాస్త ఉపశమనం లభిస్తుందని అన్నారు. అప్పుడు కచ్చితంగా పూర్తి స్థాయిలో పార్టీ మీద అధినేతకు ఫోకస్ ఉంటుందని తెలిపారు. దేశంలోని ప్రాంతీయ పార్టీలకు ఇది ఎంతో ఉపయోగమని పార్టీ కార్యకలాపాల మీద పూర్తి స్థాయిలో అధ్యక్షులు దృష్టి నిలిపేందుకు ఇది పనికొస్తుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయ పార్టీ నిర్వహణ భారంగా మారిందని, ఏదైనా కార్యక్రమం జరిగే సమయంలో వేదిక ఏర్పాటు దగ్గర నుంచి కార్యక్రమం పూర్తయ్యే వరకు ఆర్థిక భారం అనుకున్న దానికంటే రెండు, మూడు రెట్లు పెరుగుతోంది. దీని వల్ల ఒక కార్యక్రమం తర్వాత మరో కార్యక్రమం కోసం ఆర్థిక వనరులు సమీకరించుకునే వరకు వేచి ఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు. రాజకీయ పార్టీలకు క్రౌడ్ ఫండింగ్ ద్వారా విరాళం ఇస్తే దానికి సంబంధించి ఆదాయపన్ను మినహాయింపు ఉంటుంది. అంటే ఇచ్చే విరాళాలకు సంబంధించి రిటర్న్స్ లో దీనిని చూపించుకోవచ్చు. ఇది మధ్య తరగతి వారికి ఎంతో ప్రయోజనం అని తెలిపారు. వెదురు కుప్పం మండలంలోని ప్రజలందరూ పవన్ కళ్యాణ్ సేవలకు తమ వంతుగా 7288040505, 7288040505@upi జనసేన పార్టీ నెంబర్‌కి ఫోన్ pay, గూగుల్ పే, పేటియం ద్వారా తోడ్పాటు నందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పురుషోత్తం, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు ముని, సతీష్, కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## అమలాపురంలో నా సేన కోసం - నా వంతు




**అమలాపురం, (జనస్వరం) :** జనసేనపార్టీ ఆదేశాలతో నా సేన కోసం నా వంతు కార్యక్రమాన్ని అమలాపురం నియోజకవర్గం మున్సిపల్ 9వ వార్డు నందు జనసేన నాయకులు నల్లా చిన్ని ఆధ్వర్యంలో జరిగింది. ఆ వార్డు కౌన్సి లర్ గొల్లకోటి విజయలక్ష్మి వాసు సమక్షంలో పార్టీ కార్యకర్తలు, వార్డు ప్రజలు పార్టీకి తమ వంతు విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ క్రియాశీ లక నాయకులు నల్లా శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ సతీష్, మున్సి పల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, కౌన్సిలర్ పడాల శ్రీదేవి, రూరల్ మండల అధ్యక్షులు లింగోలు పండు, డాక్టర్ సెల్ నాగ మానస, కారెం వెంకట్రావు, బండారు వెంకన్న బాబు, తిక్కా సరస్వతి, DSN కుమార్, వాకపల్లి వేంకటేశ్వర రావు, పోలిశెట్టి కన్నా, గంగాబత్తుల కిషోర్, జంగా లోవరాజు, నల్లా వేంకటే శ్వర రావు, నంద్యాల ఈశ్వర రావు, కల్వకొలను రమణ మూర్తి, తిక్కిరెడ్డి ఆది నారాయణ, కొరసాల కోటేశ్వర రావు, సలాధి సత్య నారాయణ, సలాది రాము డు, సలాది నారాయణరావు, తిలక్ (బట్టల షాప్), నల్లా తాతాజీ, నల్లా కళ్యా ణ్, నల్లా మణికంఠ, భేరి సూర్య కుమారి, బ్రహ్మం, నల్లా శ్రీను, నల్లా కృష్ణ, లంకపల్లి ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఓట్లు కోసం దివ్యాంగులను మోసం చేస్తున్నారు



**బాపట్ల, (జనస్వరం) :** బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేనపార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఆరు నెలల తర్వాత దివ్యాంగులకు పెళ్లి కానుక ఇస్తానని హామీ ఇంతవరకు ఆ ఒక్క హామీ నెరవేరలేదని తెలిపారు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్స రాల ఐదు నెలల తర్వాత రాష్ట్రంలోనే ఉన్నా దివ్యాంగులు ఇప్పుడు గుర్తొచ్చా రా! అని ప్రశ్నించారు. దివ్యాంగుల మోసం చేసి ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వే షన్ అమలు చేస్తానని రాష్ట్రంలో ఉన్న దివ్యాంగుల అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు పెద్దవారు దివ్యాంగుల సంఘాల నాయకులు అందరు కూడా జగన్ చేస్తున్న మోసాన్ని తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంది వెంకట్ రెడ్డి, గంటా నాగమ ల్లేశ్వరరావు, దేవి రెడ్డి శ్రీనివాసరావు, షేక్ సుభాని, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## సోమశిలలో కుషన్ లెవల్ మెయింటైన్ చేయండి

### పవనన్న ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట 115వ రోజున 13వ డివిజన్ బాలాజీనగర్, లక్ష్మీ నగర్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగి ప్రజా సమస్యల అధ్యయనం చేసిన కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమవంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ గతేడాది జనసేనపార్టీ తరఫున తాము ఎంత మొత్తుకుంటున్నా వినకుండా అప్పటి మంత్రి అనిల్ కుమార్ యాదవ్ సోమశిల జలాశయం వద్ద డ్రోన్ షాట్లు, జూమ్ షాట్లు కోసం 78 టీఎంసీల కెపాసిటీ కల్గిన డ్యామ్ లో వరద సమయంలో 7.95 టీఎంసీల కుషన్ లెవల్ మెయింటైన్ చేయాల్సి ఉండగా చేయకుండా 77 టీఎంసీల వరకు గేట్లు ఎత్తకుండా చేశారన్నారు. ఎగువన అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి సోమశిల డ్యామ్ కూడా కొట్టుకుపోయే స్థితిలో ఒక్కసారిగా 5.31 లక్షల క్యూసెక్కుల పైగా వరదను విడుదల చేసి సోమశిల పరివాహక ప్రాంతాలతో పాటు నెల్లూరు నగరంలో కూడా విపత్తుకి కారణమయ్యారన్నారు. ఆ సమయంలో సోమశిల రివిట్మెంట్ పూర్తిగా దెబ్బతిందని, ఈ అంశాలపై జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబుకి ఫిర్యాదు చేస్తే ఇప్పటికీ విచారణ లేదని, దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి మాత్రం సోమశిలలో ఎందుకు కుషన్ లెవల్ మెయింటైన్ చేయలేదని అధికారులను ప్రశ్నించారని గుర్తు చేశారు. గతం నేర్పిన పాఠాలను గుర్తుపెట్టుకుని సోమశిల జలాశయంలో కుషన్ లెవెల్ మెయింటైన్ చేస్తూ ఒక్కసారిగా లక్షల క్యూసెక్కుల నీరు కాకుండా ప్రతి రోజూ తక్కువ మోతాదులో వరద నీటిని విడుదల చేస్తూ జలాశయాన్ని, పరివాహక ప్రాంతాలను కాపాడాలని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడబిడ్డల మానప్రాణాలకు లెక్క కడుతున్న వైసీపీ నాయకులు

**నెల్లూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ సూచనలతో పార్టీ కార్యాలయంలో జిల్లా, సిటీ కమిటీ వీర మహిళలతో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వరుసగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు చూస్తుంటే ఈ వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు భద్రత కరువైందని చెప్పకనే తెలుస్తుందని తెలిపారు. మొన్న వెంకటాచలం మండలంలో వైసీపీ కార్యకర్త సొంత బిడ్డలా చూసుకోవాల్సిన మేనకోడలు లొంగలేదని యాసిడ్ పోసి పీక కోసిన సంఘటన మరువకముందే వెంకటగిరిలో పని కోసం వచ్చిన మైనర్ బాలికపై అత్యాచారం చేసి గర్భవతిని చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారిని అతన్ని కేసు నుంచి తప్పించేందుకు వైసిపి ప్రముఖ నాయకుడు 15 లక్షలు లెక్క కట్టడం అమానుషమని తెలిపారు. విడ్డూరం ఏంటంటే ఇంకా కేసు నమోదు కాకపోవడం దారుణం అని మండిపడ్డారు. బాలికను వారి కుటుంబ సభ్యులను భయాం దోళనకు గురి చేసి కేసు కట్టించుకనే కొంత మొత్తం ముట్ట




చెప్పినట్లు సమాచారం ఉందని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర పోలీసులు ఈ కేసును సుమోటోగా స్వీకరించి కేసు కట్టి విచారించి దోషులను, దోషులకు సహకరిం చిన వారిని కఠినంగా శిక్షించాలని బాధితులకు న్యాయం చేయాలని జనసేనపార్టీ తరుపున కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో పాటు కృష్ణా-పెన్నా జిల్లా మహిళా కన్వీనర్ కోలా విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నగర కార్యదర్శులు మాధురి, ఉమాదేవి, రిహనా, 22 వ డివిజన్ మహిళా నాయకురాలు ఉమా, వెంకటగిరి నియోజకవర్గపు నాయకురాలు కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

## కొడిమి గ్రామానికి వంతెన నిర్మించాలి

**రాప్తాడు, (జనస్వరం) :** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం కొడిమి గ్రామం కొన్ని సంవత్సరాలుగా కొడిమి గ్రామానికి వర్షం వచ్చినప్పుడు పోవాలంటే కోడిమీ వంకను దాటి పోలేని పరిస్థితి ఏర్పడిందని రాప్తాడు ఇంఛార్జ్ సాకే పవన్ కుమార్ పేర్కొన్నారు. దీనితో ఈ గ్రామంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఎలక్షన్స్ ముందర ప్రతి ఒక్క పార్టీ అధికారంలోకి రావడానికి ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని ప్రజలను మోసం చేస్తూ వస్తున్నారని మండిపడ్డారు. గెలిచిన తర్వాత కనీసం ఇటువైపు తిరిగి చూడని పాపం ఏ ఒక్క అధికార పార్టీకి పోలేదని వాపోయారు. వెంటనే ఈ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపకపోతే రాబోవు రోజుల్లో అక్కడి స్థానిక ప్రజలతో కలిసి జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వమును హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఇంఛార్జ్ పవన్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, వెంకటేష్ పాల్గొనడం జరిగింది.



## తుమ్మూరులో 35వరోజు ఉయ్యాల ప్రవీణ్ పవనన్న ప్రజాబాట

**సూళ్లూరుపేట (జనస్వరం) :** నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని తుమ్మూరులో 35వ రోజు పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ గ్రామంలోని ప్రజలకు పార్టీ సిద్ధాంతాలు.. ఆశయాలు తెలియజేసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలియజేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పవనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు ఉన్నారు. జన సేనపార్టీతో రాష్ట్రంలో సరికొత్త సుపరిపాలన ఇచ్చే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని జనసేనపార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ 2024లో జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జనసేన షణ్ముక వ్యూహంతో ముందుకెళ్తున్నట్లు తెలియజేశారు. అప్పుడే ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమనన్నారు. సంపన్న



ఆంధ్రప్రదేశ్ జనసేన ప్రధాన లక్ష్యమన్నారు. జీడీపీఎస్ లో మనం అగ్రస్థానం సాధించి నప్పుడే ఆంధ్రప్రదేశ్ సుసంపన్నంగా అవతరిస్తుందన్నారు. రాష్ట్రానికి మెరుగైన పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ప్రత్యేక విధానాన్ని తీసుకురావడంతో పాటు ఫ్రెండీ ఇన్వెస్టిమెంట్ సిస్టమ్ ను అమలు చేస్తామని తెలిపారు.

# ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సీపీఎస్ రద్దు చేయాలి

**- సీపీఎస్ రద్దు విషయంలో మాట తప్పిన సీఎం జగన్**

**- కమిటీల పేరుతో కాలయాపన చేయడం తగదు**

**- సూళ్లూరుపేట జనసేనపార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్**

**సూళ్లూరుపేట, (జనస్వరం) :** సూళ్లూరుపేట మండల పరిధిలోని గోపాలరెడ్డిపాళెం గిరిజన కాలనీలో 33వ రోజు పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారంలో సీపీఎస్ రద్దు అని ఉద్యమాలు చేసిన జగన్ తీరా సీఎం అయ్యాక నమ్మిన వాళ్లందర్నీ నట్టేట ముంచి సీపీఎస్ రద్దు గురించి అడిగితే కేసులు పెట్టడం, బైండోవర్లు చేయడం, సీపీఎస్ రద్దు చేయడం అసాధ్యమంటూ కాకమ్మ కబుర్లు చెప్పడం ఏమిటంటూ జనసేనపార్టీ సూళ్లరుపేట నియోజకవర్గ ఇంఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన వారంలోగా కంట్రిబ్యూటరీ పింఛను పథకాన్ని (సీపీఎస్) రద్దు చేస్తానని హామీనిచ్చిన సీఎం వైఎస్ జగన్ ఇంతవరకు అమలు చేయలేదన్నారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా చర్చలు, కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. గ్యారెంటీ లేని జీపిఎస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకురావడం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఎవరికి ఉపయోగం లేదు కాబట్టి సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. సీపీఎస్ రద్దుపై చర్చిద్దామని ఉద్యో గసంఘాల నేతలను మంత్రులు పిలిచి జీపీఎస్ పై చర్చిద్దామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఉద్యోగులకు జనసేనపార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. అలాగే గ్రామంలోని ప్రజలకు పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు తెలియజేసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చేసుకో వడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలియజేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పవనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీలోకి చేరికలు



**ధర్మవరం (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలోకి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో ధర్మవరం పట్టణంలోని వివిధ వార్డులకు సంబంధించి 50 కుటుంబాలు చేరడం జరిగింది. రామకృష్ణ, శంకర్, చంద్ర, వెంకీ, చరణ్, చంద్ర, లింగమయ్య, దేవా, హరికృష్ణ, ప్రసాద్, నరేష్, సుధాకర్, మహేంద్ర, ఇస్మాయిల్, మారుతి, శివయ్య, నారాయణస్వామి, గోవర్ధన్, ధనుంజయ తదితరులు పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పనిచేసి జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్మిద్దామని చెప్పి పిలుపునివ్వడం జరిగింది.

# పామిడి పట్టణ ప్రజల నీటి కష్టాలను తీర్చాలి

**జనసేన నాయకులు యం.ధనుంజయ**



**పామిడి (జనస్వరం) :** 15 రోజులకు పైగా పామిడి పట్టణంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నది ప్రభుత్వం దీనిపై ఎటువంటి ప్రత్యామ్నాయ మార్గాలను తీసుకోవడం లేదు. సత్యసాయి వాటర్ పామిడి నుంచి గుత్తి గుంటకల్ ప్యాపిలి ఇలా అన్ని పట్టణాలకు నీటిని సరఫరా చేస్తోంది. పామిడి పట్టణ ప్రజలకు మాత్రం ఎందుకు అందించలేకపోతోందని పామిడి జనసేన మాండ్ల అధ్యక్షులు యం. ధనుంజయ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు దీనిపై స్పందించి కనీసం సత్యసాయి వాటర్ నైనా పామిడి పట్టణ ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటిని అందించాలి. వర్షాలు పడితే చాలు మోటార్లు పోయాయి అనే కారణంతో పామిడి పట్టణంలో నీటి సరఫరాను ఆపివేస్తున్నారు. ఎందుకు వర్షాలు పడిన ప్రతిసారి మోటర్లు పోతున్నాయి. అలా మోటర్లు కాలిపోకుండా తగిన చర్యలు ఎందుకు ప్రభుత్వాలు చేపట్టలేకపోతున్నాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. దయ చేసి ప్రభుత్వం వారు ఇకనుంచి అయినా తాగునీటి సమస్య లేకుండా చూడాలని జనసేన పార్టీ తరపున తెలియజేస్తున్నాము. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ప్రజలతో కలిసి తీవ్ర నిరసనలు తెలియజేస్తామని తెలియజేసుకుంటున్నాము. దయచేసి అధికారులు ప్రజల కష్టాలను ఇక్కట్లను నీటి ఎద్దడిని గ్రహించి సత్వరం పట్టణ ప్రజలకు నీటి సమస్యను తీర్చవలసిందిగ పంచాయతీ కార్యాలయంలో BV Shesikala……(EORD)కి జనసేన పార్టీ తరఫున వినతి పత్రాన్ని అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్, షేక్షావలి, జనసేన పార్టీ పామిడి మండల కార్యదర్శులు ఖాజావలి, లాలూ స్వామి, రోషన్ జమీర్, అబ్దుల్ సత్తార్ మరియు జనసేన పార్టీ కార్యకర్తలు జనసైనికులు పాల్గొన్నారు.

# పెందుర్తిలో "నా సేన కోసం నా వంతు"

**పెందుర్తి (జనస్వరం) :** 88వ వార్డ్ కాపు జగ్గరాజుపేట గ్రామంలో క్రియాశీలక సభ్యులతో జనసేన పార్టీ ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన నా సేన నా వంతు అనే కార్యక్రమాన్ని జనంలోకి తీసుకువెళ్లడానికి మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వబ్బిన జనార్ధన శ్రీకాంత్ మాట్లాడుతూ నా సేన నా వంతు ఆనే కార్యక్రమం పార్టీ విజయానికి చాలా ఉపయోగపడుతుందని, దేశంలోనే హమ్ ఆద్మీ, బహుజన సమాజ్వాది పార్టీలు క్రౌడ్ ఫౌండింగ్ తోనే అధికారంలోకి వచ్చిందని గుర్తు చేస్తూ, ఈ యొక్క కార్యక్రమాన్ని మనం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళగలిగితే మన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి కొంతవరకు ఆర్థిక వెసులుబాటు కల్పించడానికి అవకాశం ఉంటుంది మరియు ప్రజల్ని మమేకం చేయడం వల్ల పార్టీ అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం అవుతారని, కావున పార్టీ ఆదేశాల మేరకు మనం మన కుటుంబ సభ్యులు, పార్టీ సానుభూతిపరులు, సామాన్య ప్రజలను ఈ యొక్క కార్యక్రమంలో మమేకం చేయడానికి మీ యొక్క గ్రామాల్లో మీరే నాయకత్వం వహించి ప్రజల్లోకి తీసుకుని వల్లే బాధ్యతను తీసుకోవాలని కోరడం జరిగింది. సత్యనారాయణ మాట్లాడుతూ తప్పకుండా ఇది ఒక మంచి కార్యక్రమం పార్టీ మొదలుపెట్టిందని మనమందరం కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని చెప్పడం జరిగింది. అభి గారు మాట్లాడుతూ ఇప్పటివరకు మనమందరం మన యొక్క గ్రామాల్లో కష్టపడ్డామని ఇప్పుడు పార్టీ అభివృద్ధి కోసం మనందరం కలిసికట్టుగా ఉంటూ సమస్యల పైన మన పార్టీ కార్యక్రమాలను జనాల్లోకి తీసుకుని వెళ్ళడానికి మరింతగా కష్టపడాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, శ్రీను, రమేష్, నర్సింగరావు, గోపి, ప్రసాద్, చిన్న, చలం, సర్వ సిద్దిరాజు, తేజ, భాను, భాగ్యరాజ్, జన సైనికులు పాల్గొన్నారు.



## ఆధునీకరణ పేరుతో మూత పడ్డ

# భీమసింగి చక్కెర కర్మాగారం మూత



**విజయనగరం (జనస్వరం) :** విజయనగరం జిల్లాలో ఐదు దశాబ్దాల చరిత్ర కలిగిన భీమసింగి షుగర్ ఫ్యాక్టరీ మూతపడటంతో దీనిపై ఆధారపడిన 20 వేల మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు కుట్ర జరుగుతోందని స్థానికులు మరియు శృంగవరపుకోట నియోజకవర్గం జనసేన నాయకులు వబ్బిన సత్యనారాయణ, జనసైనికులు ఆరోపిస్తున్నారు. ఆదుకుంటారా.. అమ్మేస్తారా! అని ప్రభుత్వాన్ని నిలదీశారు. భీమసింగి షుగర్ ఫ్యాక్టరీ భవితవ్యం ఆధునీకరించి వచ్చే సీజనుకు పూర్తి సేవలు అందిస్తామని హామీ ఇచ్చినా ఆ దిశగా చర్యలు కొరవడటంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక చెరకు రైతులకు ఏమి చెయ్యాలో పాలుపోవడం లేదు. వచ్చే సీజన్ నాటికి ఫ్యాక్టరీని పునః ప్రారంభిస్తామని యాజమాన్యం చెబుతున్నప్పటికీ, చెరుకు రైతులకు నమ్మకం కలగడం లేదు. రానున్న సీజన్ లో చెరకు పంటను పండించాలా లేదా అనే సందిగ్ధంలో రైతులు ఉన్నారు. కనీస మద్దతు ధర కరువవుతున్న పరిస్థితుల్లో అర్ధంతరంగా ఫ్యాక్టరీని కూడా మూసివేయడంతో చెరకు రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

# జనసేనతోనే అవినీతి రహిత పాలన సాధ్యం

**- ఏపీని అప్పుల్లేని రాష్ట్రంగా చేయడమే ప్రధాన లక్ష్యం**

**- సూళ్ళూరుపేట నియోజకవర్గ ఇంఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్**



**సూళ్లూరుపేట, (జనస్వరం) :** జనసేనతోనే అవినీతి రహిత పాలన సాధ్యమని పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట మండల పరిధిలోని దావాధిగుంట గ్రామంలో 32వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో సిద్ధాంతాలను ఉయ్యాల ప్రవీణ్ ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. అలాగే పార్టీ గుర్తు గాజు గ్లాసును అందరికి తెలియజేశారు. జనసేనకు ఓటు వేయడం వల్ల రాబోయే తరాలకు భవిష్యత్తు బాగుంటుందని ప్రజలకు వివరించారు. పవన్ కళ్యాణ్ తోనే రాష్ట్రంలో మార్పు సాధ్యమవుతుందని, ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్న పవన్ కళ్యాణ్ కు మద్దతుగా రాష్ట్ర ప్రజలు నిలవాలన్నారు. జనసేనపార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధి కోసం 'షణ్ముఖ వ్యూహం' అమలు చేయడంతో పాటు ఏపీని అప్పుల్లేని రాష్ట్రంగా చేయడమే జనసేన ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు సిటీలో చైన్ స్నాచర్ల ఆగడాలను అరికట్టాలి

**- పవనన్న ప్రజాబాటలో జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద వాపోయిన పలువురు మహిళలు**



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజా బాట 116వ రోజున 13వ డివిజన్ బాలాజీనగర్ లోని ప్రాగ్జ్యోతి స్కూల్, మైత్రీ వాటర్ ప్లాంట్ ప్రాంతాలలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగి ప్రజాసమ స్యల అధ్యయనం చేసిన కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమవంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద పలువురు మహిళలు ఈ ప్రాంతంలో సాయంత్రం 7 గంటల నుండి కాస్త చీకటి పడిందంటే బయట తిరగలేకపోతున్నామని వాపోయారు. మోటారు బైక్ల మీద వచ్చి పలువురు చైన్ స్నాచర్లు మహిళల మెడలో బంగారు గొలుసులను తెంపుకుపోతున్నారని, ఒంటి మీద నగలు వేసుకోవాలంటేనే భయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చైన్ స్నాచర్ల దాడిలో గాయపడిన ఓ మహిళ కోమాలోకి వెళ్లిందని అన్నారు. నిన్న సాయంత్రం కూడా చైన్ స్నాచర్లు ఓ మహిళ మెడలో గొలుసుని తెంపుకుపోయారని వాపో యారు. సమస్యను సావధానంగా విన్న కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తరచుగా ఇలాంటి సంఘటనలే జరుగుతుంటే ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ ఏమి చేస్తోందని ప్రశ్నించారు. పోలీసుల భయం లేకుండా చైన్ స్నాచర్లు విచ్చలవిడిగా ఈ ప్రాంతంలో చెలరేగుతున్నారంటే దానిని ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలని అన్నారు. పోలీసులు ఈ ప్రాంతంలో రాత్రి గస్తీలు పెంచాలని, పెట్రోలింగ్ సిబ్బందిని అదనంగా పెట్టాలని, ప్రజల్లో భయాన్ని పోగొట్టి నమ్మకాన్ని పెంచాలని కేతంరెడ్డి వినోద్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంస్య పతక విజేత భరత్ చంద్రకి ఘనంగా సన్మానం

- ప్రతిభగల క్రీడాకారులను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రోత్సహిస్తారు
- భరత్ చంద్ర మన దేశానికి మన రాష్ట్రానికి గొప్ప ఖ్యాతిని తెచ్చిపెట్టారు
- భరత్ చంద్ర యువతకు స్ఫూర్తిగా నిలిచారు
- పెండ్యాల శ్రీలత



**అనంతపురం (జనస్వరం) :** ఏషియన్ ఛాంపియన్ షిప్ జపాన్ నందు జరిగిన అంతర్జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలలో మన దేశం నుండి ఆడి ప్రతిభ కనపరిచిన అనంతపురం జిల్లా వాసి భరత్ చంద్ర కి జనసేన పార్టీ మహిళా కార్యాలయం అనంత పురం నందు జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాయల సీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యు రాలు పెండ్యాల శ్రీలత, జిల్లా నాయకులు పెండ్యా ల హరి అభినందన సన్మాన సభను నిర్వహించి భరత్ చంద్రని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెండ్యాల శ్రీలత మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు జపాన్ దేశం నందు జరిగిన అంతర్జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలలో ప్రతిభ కనపరచి కాంస్య పతకం సాధించిన భరత్ చంద్రకి మా అభినందనలు తెలుపుతూ భరత్ చంద్ర మన తెలుగు వ్యక్తి అయినందుకు మనమం దరం గర్వపడాలని ఇతనొక సాధారణ, మధ్యతర గతి కుటుంబంలో జన్మించి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని కాంస్య పతకం సాధించి దేశంతో పాటు మన రాష్ట్రానికి కూడా ఖ్యాతిని తెచ్చాడని భరత్ చంద్రకి రాబోయే రోజుల్లో కూడా మన దేశం తర ఫున ఆడి స్వర్ణ పథకాలు సాధించి ఉన్నత శిఖరా లకు చేరుకోవాలని కోరుకుంటూ మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రికి క్రీడాకారులు అంటే ఎంతో అభిమానం అని వారిలో ప్రతిభను గుర్తించి వారిని ఎప్పుడూ ప్రోత్సహిస్తూనే ఉంటారని తెలియజేశారు. అనంతరం ఈ సమావేశంలో కాంస్య పతాక విజేత భరత్ చంద్ర మాట్లాడుతూ నేను ఈరోజు ఈస్థాయిలో ఉండడానికి కారణం మా నాన్నగారు శ్రీనివాసులు మరియు నా కోచ్ సి.వెంకటేశులుని యువత కష్టపడితే సాధించలేనిది ఏమీ ఉండదని అందుకు నేనే నిదర్శనం అని తెలుపుతూ ఈరోజు ఈ సన్మాన కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ శ్రీలతకి, జిల్లా నాయకులు పెండ్యాల హరికి జనసేన శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శు లు కాశెట్టి సంజీవరాయుడు, చొప్ప చంద్రశేఖర్, అనంతపురం నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, రోళ్ళ భాస్కర్, కమతం వెం కటనారాయణ, కార్యదర్శులు కొత్తచెరువు నాగ విశ్వనాథ్, కుంకాల లాల్ స్వామి, వడ్డే సాయి సం పత్, సంయుక్త కార్యదర్శి ఆకుల అశోక్, ఆకుల ప్రసాద్, వల్లంశెట్టి వెంకటరమణ, మండల అధ్యక్షు లు గంటా రామాంజనేయులు, కార్యక్రమాల నిర్వహణ కమిటీ జిల్లా సభ్యుడు సంతోష్ కుమార్, వీర మహిళలు కాశెట్టి సావిత్రి, గుమ్మడి సాని శిల్ప, కుళ్లాయమ్మ, వరలక్ష్మి, రమాదేవి, లక్ష్మి నాయకులు పెండ్యాల మహేష్, కొండిశెట్టి ప్రవీణ్ కుమార్, సాయి కుమార్, చంద్ర, శీన, హర్ష, హరికృష్ణ, ఉత్తేజ్, గంగాధర్ కాపు సంక్షేమ సేన జిల్లా కమిటీ సభ్యులు, కాపూ నాడు జిల్లా అధ్యక్షులు పూల పాండు రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు నాగ రాజు, రామాంజనేయులు, నాగేంద్రప్రసాద్, నాగ భూషణం, ఈరన్న, సూర్యనారాయణ, రామాంజనే యులు, నాగసముద్రం నారాయణ, మల్లికార్జున తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## 50వ రోజు ఉచిత శిక్షణా తరగతులు



**అనంతపురం, (జనస్వరం) :** జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురా లు పెండ్యాల శ్రీలత మహిళలు అన్ని రంగాలలో ముందుండాలనే ఉద్దేశంతో మహిళ సాధికారిక, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ మహిళా కార్యాలయం అనంతపురం నందు మహిళలకు ఉచిత టైలరింగ్ వర్క్, ఎంబ్రాయిడరీ వర్క్, మగ్గం వర్క్, డిజైన్ పెయింటింగ్ వర్క్ వంటి వాటి ని ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు శిక్షణా తరగతులు 50రోజులకు చేరుకున్నందుకుగాను శిక్షణ పొందుతున్న మహిళలు కేక్ కట్ చేసి మాకు ఈ అవకాశం కల్పించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి, రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కి, రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలతకి కృతజ్ఞతలు తెలుపుతూ మహిళల అభివృద్ధి కోసం జనసేన పార్టీ ముందడుగులో ఉందని తెలియజేశారు.

## అధికారంలోకి వస్తాం, ప్రజల ఇబ్బందులను తీరుస్తాం
### చిలకం మధుసూదన రెడ్డి



**ధర్మవరం (జనస్వరం) :** అధికారంలోకి వస్తాం,ప్రజల ఇబ్బందులను గుర్తించి తీరుస్తాం అంటూ సేవ్ ధర్మవరం కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి పేర్కొన్నారు. సేవ్ ధర్మవరం కార్యక్రమం జనసేన పార్టీ ఆధ్వర్యంలో 22వ రోజు పట్టణములోని 36 వ వార్డ్ కొత్తపేట లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఇంటి ఇంటి కి వెళ్లి సుడిగాలి పర్యటన'గావించారు. ప్రజల కష్టాలను తెలుసుకొని తప్పకు ండా జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు. తమ ఊరి వాడి నని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తమ ఇంటి బిడ్డ అనుకుని ఆశీర్వదించాలని ప్రజలను వారు కోరారు. ఎవరికీ ఏ ఇబ్బంది' కలిగినా తన తలుపు తట్టాలన్నారు. తను చేతనయినంత సహాయ సహకారాలు అందిస్తానని ప్రజలకు వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడ్డగిరి శ్యాంకుమార్, బెస్త శ్రీనివాసులు, నాయుడు నాయక్, పేరూరు శ్రీనివా సులు, కోటికి రామాంజి,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టండి
### పవనన్న ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయ కులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట 117వ రోజున 13వ డివిజన్ వేపద రువు జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగి ప్రజాసమస్యల అధ్యయనం చేసిన కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమ వంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సంద ర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వేసవి తీవ్రత తగ్గి వాతావరణం మారి శీతాకాలం వస్తోందని, ఈ క్రమంలో ప్రజలకు విష జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గతేడాది ఇదే సమయంలో నగరంలో అనేకమంది డెంగ్యూ, టైఫాయిడ్ బారిన పడిన సంగతి ని గుర్తు చేశారు. మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు నిరంతరం శానిటేషన్ చేస్తూ ఉండాలని, కాలువల్లో డ్రైనేజి వ్యర్థాలు లేకుండా, దోమలు వ్యాప్తి చెంద కుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఇప్పటి నుండే తగు చర్యలు తీసుకోకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతారని, తమ సూచనను అధికారులు సహృదయంతో స్వీకరించి విష జ్వరాలు ప్రబలకుండా చూడాలని కేతంరెడ్డి వినోద్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగస్వాములవుదాం
### యుగంధర్ పొన్న

**చిత్తూరు (జనస్వరం) :** గంగాధర నెల్లూరు నియోజకవర్గం, పాల సముద్రం మండలం, వన దుర్గాపురం పంచాయతీలో నా సేన కోసం నా వంతు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మానికి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న హాజరై మాట్లాడుతూ మండలంలో ఉన్న జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, అభిమానులు, సామాన్య ప్రజలు పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని విజ్ఞప్తి చేశారు. నా సేన కోసం నా వంతు కార్యక్రమంలో ప్రజల కోసం అండగా ఉండే జనసేన కోసం ప్రతి ఒక్కరూ పది రూపాయల నుండి ఎంతైనా 7288040505, 7288040505@upi కి ఫోన్ పే, గూగుల్ పే, పేటియం ద్వారా పంపి, పారదర్శక పాలన కు అవకాశం కల్పించాలని తెలిపారు. జన భాగస్వామ్యం పెరిగితేనే అవినీతి అంతం అవు తుందని, జవాబు దారితనం వస్తుందని, తద్వా రా జనరంజక పాలన జరుగుతుందని తెలియ జేసారు. రాజకీయాల్లో క్రౌడ్ ఫండింగ్ రాజ్య మేలాలని, మండలంలో ఉన్న ప్రజలందరూ పవన్ కళ్యాణ్కి ప్రోత్సాహం, సహకారం అం దించాలని విజ్ఞప్తి చేశారు. జన విరాళాలు కచ్చి తంగా అందర్నీ ఐక్యమత్యంగా ఉంచు తుందని, ఎవరి పరిధిలో వారు పార్టీ నిర్వహణ కోసం ఇచ్చే విరాళాలు ఒక రకమైన భావోద్వే గం తో ముడిపడి ఉంటాయని, కొత్త వ్యక్తులు సైతం పార్టీకి అసోసియేట్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.మండల గౌరవ అధ్యక్షులు లతీష్, ఉపాధ్యక్షులు నవీన్, మండల కార్యదర్శి ఆకాష్, జనసైనికులు విజయ్ కుమార్, చందు, ప్రవీణ్, శరవణ కుమార్, సాయి, సుబ్రహ్మణ్యం, చందు బత్తల చందు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి
వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..
phone pe / google pay
UPI id : janaswaram@ybl